సాక్షి 24|7
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం
5-1-2018

- చంద్రబాబు యువతకు ఇచ్చిన హామీలపై చర్చ
- పాదయాత్రకు రానున్న వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రణాళిక
- హాజరుకానున్న వైఎస్సార్ సీపీ రీజనల్ ఇన్‌చార్జి సజ్జల రామకృష్ణారెడ్డి



నగరానికి విచ్చేసిన సజ్జల రామకృష్ణారెడ్డికి స్వాగతం పలుకుతున్న గోవర్ధన్‌రెడ్డి, సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్

నేడు యువజన సదస్సు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: ఎన్నికల సమయంలో యువతకు తెలుగుదేశం పార్టీ ఎన్నో హామీలిచ్చింది. ఉద్యోగాలు, ఉపాధి, నిరుద్యోగ భృతి వంటివి కల్పిస్తామని మేనిఫెస్టోలో సైతం ప్రకటించింది. ఎన్నికల వేళ జనం ముందుకెళ్లిన చంద్రబాబు నాయుడు యువతను ఉద్దేశించి ఆ హామీలను వల్లెవేశారు. వాటిలో ఏవి అమలయ్యాయి, యువతకు ఏ మేరకు మేలు కలిగింది, ఈ విషయంలో యువత ఏమంటోంది, ఏం కోరుకుంటోంది, యువజనులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు, వారి సంక్షేమానికి, భవిష్యత్‌కు భరోసా ఇచ్చేందుకు ఏం చేయాలనే అంశాలపై చర్చించేందుకు వైఎస్సార్ సీపీ యువజన విభాగం 'జగనన్న కోసం' పేరిట శుక్రవారం సదస్సు నిర్వహిస్తోంది. స్థానిక టౌన్‌హాల్‌లో ఉదయం 10 గంటలకు జరిగే ఈ సదస్సుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. హామీలు తదితర అంశాలపై యువతతో మాట్లాడి.. వారు ఏం కోరుకుంటున్నారనే విషయాలను సదస్సు ద్వారా తెలుసుకోనున్నారు. యువత ఆకాంక్షలు, వారు పడుతున్న ఇబ్బందులు, ఆవేదనలపై నివేదిక రూపొందించి.. త్వరలో ప్రజా సంకల్ప పాదయాత్రతో జిల్లాకు రానున్న వైఎస్సార్ సీపీ అధినేత, ప్రధాన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సమర్పించనున్నారు. ఈ సదస్సుకు వైఎస్సార్ సీపీ జిల్లా రీజనల్ ఇన్‌చార్జి, పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, ఎమ్మెల్యేలు ఆర్‌కే రోజా, కొడాలి నాని ముఖ్యఅతిథులుగా హాజరవుతారు. ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వి.వరప్రసాద్, పార్టీ నెల్లూరు, తిరుపతి పార్లమెంటరీ జిల్లాల అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్యేలు డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, మేకపాటి గౌతంరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కోవూరు నియోజకవర్గ సమన్వయకర్త నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి, జెడ్పీ చైర్మన్, వెంకటగిరి

- మిగతా 2లో..

సీఎం పర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు - 7లో..

నెల్లూరు డీకేడబ్ల్యూ జూనియర్ కళాశాలలోని ప్రయోగశాల



ప్రయోగమేదీ!

జిల్లాలో జూనియర్ కళాశాలలు	174
ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో ఉన్నవి	58
ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు	116
58,878	ఇంటర్మీడియెట్ విద్యార్థుల సంఖ్య
21,240	ప్రాక్టికల్స్‌కు హాజరయ్యే విద్యార్థులు

- కళాశాల ల్యాబ్స్‌లో పరికరాలు, రసాయనాలు కరువు
- మార్కుల కోసం అడ్డదారులు తొక్కుతున్న యాజమాన్యాలు
- ప్రాక్టికల్స్ పేరిట అదనంగా వసూళ్లు
- వచ్చేనెల 1నుంచి ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు

నెల్లూరు (టౌన్): ఇంటర్మీడియెట్ ప్రయోగ పరీక్షలు విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇప్పటికీ ప్రాక్టికల్స్ నేర్పించకపోవడంతో వారి పరిస్థితి అయోమయంగా ఉంది. ప్రభుత్వ కళాశాలల్లో పరిస్థితి కొంత బాగున్నా కార్పొరేట్ కళాశాలల విద్యార్థులు మాత్రం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చాలా ప్రైవేట్ కళాశాలల్లో మచ్చుకైనా ప్రయోగశాలలు లేకపోగా.. మరికొన్నిచోట్ల రసాయనాలు, పరికరాలు లేవు. అత్యధిక కళాశాలల్లో విద్యార్థులతో నామమాత్రంగానైనా ప్రయోగాలు చేయించిన దాఖలాలు కనిపించడం లేదు. జిల్లాలో మొత్తం 174 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 26, ఎయిడెడ్ కాలేజీలు 11, మోడల్ స్కూల్స్ 7, సోషల్ వెల్ఫేర్ కళాశాలలు 11, ఏపీ రెసిడెన్షియల్ కాలేజీ 1, ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలలు 2 ఉన్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాల పరిధిలో 116 జూనియర్ కళాశాలలు నడుస్తున్నాయి. మొత్తంగా 58,878 మంది విద్యార్థులు ఇంటర్మీడియెట్ విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో ఫస్టియర్ జనరల్ సబ్జెక్టుల్లో 28,313 మంది, ఒకేషనల్ కోర్సుల్లో 1,228 మంది కలిపి 29,541 మంది ఉన్నారు. సెకండియర్ జనరల్ సబ్జెక్టుల్లో 28,079 మంది, ఒకేషనల్ విభాగంలో 1,258 మంది కలిపి మొత్తం 29,337 మంది విద్యార్థులు ఉన్నారు. ఫస్టియర్, సెకండియర్ కలిపి 17,142 మంది ఎంపీసీ, 4,098 మంది బైపీసీ.. మొత్తంగా 21,240 మంది విద్యార్థులు ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉంది.

వచ్చేనెల 1నుంచి ప్రాక్టికల్స్

ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఇంటర్మీడియెట్ విద్యార్థులకు జంబ్లింగ్ విధానంలో ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నారు. సెకండియర్ విద్యార్థులకు

- మిగతా 2లో..

ఇక అర్బన్ రెవె'న్యూ'

- నెల్లూరు అర్బన్, రూరల్ మండలాల విభజన
- నెరవేరిన వైఎస్ కల
- ప్రతిపక్ష ఎమ్మెల్యేల కృషితో సాధ్యం
- రెవెన్యూ శాఖకు తగ్గనున్న పని ఒత్తిడి



నెల్లూరు (వేదాయపాళెం): నెల్లూరు మండలాన్ని నెల్లూరు అర్బన్, నెల్లూరు రూరల్‌గా విభజిస్తూ ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగరం నానాటికీ విస్తరిస్తున్న నేపథ్యంలో అర్బన్ మండలం ఏర్పాటు

- మిగతా 2లో..

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | శుక్రవారం | జనవరి | 5 | 2018
సాక్షి

రూ.48 వేల కోట్లతో పట్టణాల్లో గృహాలు

• మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ



షాదీమంజిల్ ముఖచిత్రాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి నారాయణ

నెల్లూరు సిటీ: అందరికీ ఇళ్లు పథకం కింద రాష్ట్రంలోని 110 మున్సిపాలిటీల్లో రూ.48 వేల కోట్లతో గృహాలు నిర్మిస్తున్నట్లు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నగరంలోని కోటమిట్ట ప్రాంతంలో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థుల కోసం జెండా వీధిలో పీఎస్ఎం స్కూల్‌ను రానున్న విద్యా సంవత్సరంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. కోటమిట్టలో రూ.4 కోట్లతో షాదీమంజిల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. పేదలకు పక్కా ఇళ్లు అందజేసేందుకు నగరానికి 42,870 గృహాలు మంజూరు చేశామన్నారు. వీటిని ఐదు ప్రాంతాల్లో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది జిల్లాలో ఘన వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 15నాటికి జిల్లాలోని అన్ని మున్సిపల్ పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మేయర్ అబ్దుల్ అజీజ్, టీడీపీ నగర ఇన్‌చార్జ్ ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, చాట్ల నరసింహారావు, నగరపాలక సంస్థ కమిషనర్ అలీంబాషా పాల్గొన్నారు. అనంతరం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం 11,40 డివిజన్లలో జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు.

నేడు యువజన సదస్సు

▶ మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గ సమన్వయకర్త బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళితో పాటు జిల్లా ముఖ్య నేతలు పాల్గొంటారని పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పి.రూప్‌కుమార్ యాదవ్ తెలిపారు.

పల్లెనిద్ర, రచ్చబండ కార్యక్రమాలపై సమీక్ష

సదస్సు అనంతరం వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ ముఖ్యులతో సజ్జల రామకృష్ణారెడ్డి సమావేశం కానున్నారు. జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న పల్లెనిద్ర, రచ్చబండ కార్యక్రమాలపై సమీక్షిస్తారు. జిల్లాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించే ప్రజా సంకల్ప యాత్ర ఏర్పాట్లపై నాయకులతో చర్చిస్తారు. సమీక్షలో పార్టీ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులతోపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొంటారని నెల్లూరు పార్లమెంటరీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.

నెల్లూరు చేరుకున్న సజ్జల

యువజన సదస్సు, వైఎస్సార్ సీపీ నేతల సమీక్ష సమావేశంలో పాల్గొనే నిమిత్తం పార్టీ జిల్లా రీజనల్ ఇన్‌చార్జి సజ్జల రామకృష్ణారెడ్డి గురువారం నెల్లూరు నగరానికి విచ్చేశారు. ఆయనను పార్టీ నెల్లూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సిటీ ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పి.రూప్‌కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆదిశంకర అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం



డాక్టరేట్ పొందిన ప్రొఫెసర్ హరినాథ్

గూడూరు రూరల్: గూడూరు సమీపంలోని ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాలలో హెచ్అండ్ ఎస్ మ్యాథ్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న వై.హరినాథ్‌కు రాయలసీమ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఎస్వీయూ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.సుధాకరయ్య పర్యవేక్షణలో ద హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ యాస్పెక్ట్స్ ఆన్ సమ్ ఎంహెచ్‌డీ ఫ్లోస్ త్రూ పోరస్ మీడియం- ఏ న్యూమరికల్ స్టడీ అనే అంశంపై పరిశోధనా గ్రంథాన్ని రాయలసీమ విశ్వవిద్యాలయానికి సమర్పించారు. దీంతో ఆయనకు ఈనెల 2వ తేదీన డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. గురువారం కళాశాలలో ప్రిన్సిపల్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక బృందం ఆయనకు అభినందనలు తెలిపారు.

ప్ర'యోగమేదీ!'

▶ మొదటి పేజీ తరువాయి

ప్రాక్టికల్స్‌కు సంబంధించి 30 మార్కులు ఉంటాయి. ప్రయోగాల బోధనను ఏ కళాశాల యాజమాన్యం అంతగా పట్టించుకున్న దాఖలాలు లేవు. పరీక్షలకు నెలరోజులు గడువు ఉన్నా ఎక్కడా ప్రయోగాల నిర్వహణపై దృష్టి సారించ లేదు. రికార్డులు రాయించి ప్రయోగాలను మాత్రం వదిలేస్తున్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు ప్రాక్టికల్స్‌లో పరీక్షల్లో లాబీయింగ్ చేసి విద్యార్థులకు మార్కులు వేయించుకుంటుండగా, ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులు నష్టపోతున్నారు. ఇంటర్మీడియెట్ బోర్డు అధికారులకు లంచాలు ముట్టజెప్పి ప్రాక్టికల్స్ పరీక్షల్లో తమకు అనుకూలంగా ఉన్న ఇన్విజిలేటర్లను నియమించుకుంటున్నారు. ఇలా అక్రమ మార్గంలో మార్కులు వేయించుకునే పనిలో ఉంటున్నారు. ప్రయోగాల నిర్వహించ లేదేమిటని ఎవరైనా అడిగితే.. 'మీకు కావాల్సింది మార్కులేగా. ఆ విషయం మాకు వదిలేయండి' అని కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు బదులిస్తున్నాయి.

కాసుల వర్షం

ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్ పరీక్షలు ఇంటర్మీడియెట్ బోర్డు అధికారులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ర్యాంకులు సాధించేందుకు ప్రాక్టికల్స్ మార్కులు కీలకంగా ఉంటున్నాయి. 30కి 30 మార్కులు వస్తే స్కోరింగ్ చేసేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది. ప్రాక్టికల్స్ పరీక్షల్లో ప్రభుత్వం జంబ్లింగ్ విధానం ప్రవేశపెట్టినా కార్పొరేట్ యాజమాన్యాలు అనుకూలమైన వారిని ఇన్విజిలేటర్లుగా వేయించుకుంటున్నారన్న ప్రచారం ఉంది. ప్రాక్టికల్స్ కోసం ఒక్కొక్క ప్రైవేట్ కళాశాల నుంచి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు సొమ్మును అధికారులు, ఇన్విజిలేటర్లకు ముట్టజెబుతున్నట్టు సమాచారం. ఒక్కొక్క కార్పొరేట్ సంస్థకు జిల్లాలో ఐదారు బ్రాంచిలు ఉన్నాయి. మొక్కుబడిగా ఏదొక బ్రాంచిలో ప్రాక్టికల్స్ నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మొత్తాన్ని పరీక్ష సమయంలో విద్యార్థుల నుంచే వసూలు చేస్తున్నారు.

రూ.19.40 లక్షలు మంజూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రాక్టికల్స్ పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వం రూ.19.40 లక్షలు విడుదల చేసింది. ప్రాక్టికల్స్‌కు సంబంధించి పరికరాలు, రసాయనాల కొనుగోలుకు ఏమేరకు నిధులు అవసరమనే దానిపై వివరాలు పంపించాలని ప్రిన్సిపల్స్‌కు జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి భీమా వెంకయ్య ఆదేశాలు జారీ చేశారు. ఒక్కొక్క కళాశాలకు సుమారు రూ.80 వేల మేర వెచ్చించనున్నట్లు సమాచారం. కొన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అవసరం మేరకు రసాయనాలు, పరికరాలు లేకపోవడంతో నామమాత్రంగా ప్రాక్టికల్స్ నిర్వహించినట్లు విద్యార్థులు చెబుతున్నారు.



అరకొర రసాయనాలే దిక్కు

ప్రాక్టికల్స్ నిర్వహించాం

ఇంటర్మీడియెట్ బోర్డు ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో షెడ్యూల్ ప్రకారం అన్ని ప్రాక్టికల్స్ నిర్వహించాం. కళాశాలల్లో రసాయనాలు, పరికరాలు పూర్తి స్థాయిలో ఉన్నాయి. విద్యార్థులు ఎక్కడా ఇబ్బంది పడటం లేదు.

– *భీమా వెంకయ్య, జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి*

ప్రాక్టికల్స్ నేర్పించాలి

ఇంటర్మీడియెట్ బోర్డు ప్రకటించిన విధంగా అన్ని కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహించాలి. అలా చేయని కళాశాలల వివరాలను మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం. ఇంటర్ ప్రాక్టికల్స్ జంబ్లింగ్ విధానంలో జరుగుతాయి.

– *బాబూ జాకబ్, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి*

ఇక అర్బన్ రెవె'న్యూ'

▶ మొదటి పేజీ తరువాయి

అనివార్యమైంది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలోనే నెల్లూరును రెండు మండలాలుగా విభజించేందుకు శ్రీకారం చుట్టారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. ఆయన మరణానంతరం ఇది మరుగునపడింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన టీడీపీ సర్కారు మండలాల విభజన విషయంలో మీనమేషాలు లెక్కిస్తూ కాలయాపన చేసింది. ఈ క్రమంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు పి.అనిల్‌కుమార్ యాదవ్, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఈ అంశాన్ని పలుమార్లు శాసనసభ సమావేశాల్లో ప్రస్తావించడంతో అధికార పక్షం ఎట్టకేలకు చర్యలు చేపట్టింది. నెల్లూరు అర్బన్, రూరల్ మండలాలను ఏర్పాటు చేస్తూ జీఓ-10ని జారీ చేసింది.



ప్రస్తుత నెల్లూరు తహశీల్దారు కార్యాలయం

తగ్గనున్న పని ఒత్తిడి

సిటీ, రూరల్ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉన్న నెల్లూరు అర్బన్, రూరల్ ప్రాంతాల్లో సుమారు 10 లక్షల మంది జనాభా ఉన్నారు. నగరం విస్తరిస్తున్న తరుణంలో రెవెన్యూ పరమైన సమస్యలు కూడా గణనీయంగా పెరిగాయి. ఇందుకు అనుగుణంగా రెవెన్యూ సేవలు ఉండటం లేదు. రెవెన్యూ అధికారులు, వీఆర్వోల కొరతతో పని ఒత్తిడి అధికమైంది. గతంలో నెల్లూరు మండలంలో 32 పంచాయతీలు ఉండేవి. నాలుగేళ్ల క్రితం 15 పంచాయతీలను నగరపాలక సంస్థలో విలీనం చేశారు. గ్రామాలు విలీనం కాక ముందు నగరంలో 50 డివిజన్లు ఉండేవి. విలీనం అనంతరం 54 డివిజన్లు ఏర్పాటయ్యాయి.

కార్యాలయాల సంగతేంటో!

ప్రస్తుతం ఉన్న తహశీల్దారు కార్యాలయాన్ని అర్బన్ మండలానికి కేటాయించేందుకు ప్రతిపాదన చేస్తున్నారు. పొదలకూరు రోడ్డులోని టీబీ ఆస్పత్రి ఆవరణలో రూరల్ మండల తహశీల్దారు కార్యాలయం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే రూరల్ ప్రాంతాల ప్రజలు తహశీల్దారు కార్యాలయానికి రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉంది. ప్రస్తుతం ఉన్న తహశీల్దారు కార్యాలయాన్ని రూరల్‌కు కేటాయిస్తే అనుకూలంగా ఉంటుందని రూరల్ మండల ప్రజలు కోరుతున్నారు. ఏ మండలానికి ఏ ప్రాంతంలో కార్యాలయం ఏర్పాటు చేస్తారనేది ఇప్పటివరకు స్పష్టత లేదు. రెండు మండలాలకు తహశీల్దార్ కార్యాలయాలు ఏర్పాటై అధికారులు, సిబ్బంది నియామకం జరిగితే రెవెన్యూ శాఖ అధికారులకు, ఉద్యోగులకు పనిభారం తగ్గి కార్యకలాపాలు జోరందుకునే అవకాశం ఉంది. జీఓ విడుదలైన నేపథ్యంలో విభజనకు సంబంధించి నోటిఫికేషన్ ఇచ్చి నెల రోజుల తరువాత కార్యాలయాల ఏర్పాటుపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.

ఇంటి తలుపులు పగులగొట్టి చోరీ

■ రూ.60 వేల సొత్తు అపహరణ

నెల్లూరు(క్రైమ్):

ఇంటి తలుపులు పగులగొట్టి రూ.60 వేల సొత్తును గుర్తుతెలియని దుండగులు అపహరించుకెళ్లారు. ఈ ఘటన నెల్లూరులోని నవా బుపేట వద్ద ఉన్న పుల్లమ్మ త్రంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. పుల్లమ్మ త్రం దామవరపు శంకరమ్మ వీధిలో ఆటోడ్రైవర్ కె.నాగరాజు కుటుంబం నివాసం ఉంటోంది. వారంరోజుల క్రితం అతని భార్య, పిల్లలు హైదరాబాద్‌లోని అత్త ఇంటికి వెళ్లారు. ఈనెల 3న రాత్రి నాగరాజు భార్య, పిల్లలు హైదరాబాద్ నుంచి నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరుకు బయలుదేరారు. దీంతో అతను రాత్రి 10గంటల సమయంలో ఇంటికి తాళం వేసి ఆటోబా డుగలకు వెళ్లాడు. ఈక్రమంలో గుర్తుతెలియని దుండగులు ఇంటి తలుపులు పగలగొట్టి బీరువాలోని రూ. 60 వేలు విలువచేసే రెండున్నర సవర్ల బంగారు, 300 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.18 వేల నగదు అపహరించుకెళ్లారు. గురువారం తెల్లవారు జామున భార్య, పిల్లలను రైల్వేస్టేషన్‌లో కలుసుకుని ఆటోలో ఇంటికి వచ్చారు. తలుపులు పగులగొట్టి ఉండటంతో లోనికి వెళ్లిచూడగా బీరువాలోని ఆభరణాలు, నగదు కనిపించలేదు. దీంతో బాధితుడు రెండోనగర పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్‌టీం వేలిముద్రలను సేకరించింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు చోట్ల ఇద్దరి ఆత్మహత్య

■ భర్త, అత్త వేధింపులతో..

వెంకటాచలం: భర్త వేధింపులు తట్టుకోలేక వివాహం జరిగిన ఏడాదికే వివాహిత తనువు చాలించింది. ఈ ఘటన వెంకటాచలం మండలంలోని పూడిపర్తి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు వివరాల మేరకు.. మండలంలోని ఎగువమిట గ్రామానికి చెందిన ముక్కు రమణయ్య తన కుమార్తె గౌతమి (20)ని పూడిపర్తి గ్రామానికి చెందిన అన్నం గంగాధర్‌కు ఇచ్చి ఏడాది క్రితం వివాహం చేశాడు. అయితే వివాహమైన కొద్దిరోజుల నుంచే గంగాధర్ గౌతమిని మానసికంగా, శారీరకంగా వేధించసాగాడు. ఈ విషయాన్ని ఆమె తల్లిదండ్రులకు చెప్పింది. ఈక్రమంలో బుధవారం ఉదయం గౌతమిని భర్త, అత్త రమాదేవిలు వేధించడంతో మనస్థాపానికి గురైంది. వారిద్దరూ పొలం పనులకు వెళ్లిన తర్వాత ఆమె ఉరి వేసుకుంది. కొంతసేపటికి బంధువులు ఇంటికి రాగా తలుపులు తీయకపోవడంతో గంగాధర్‌కు చెప్పారు. కుటుంబసభ్యులు, ఇరుగుపొరుగు వారు తలుపుచూసి చూడగా గౌతమి ఉరి వేసుకుని మృతిచెంది ఉంది. దీంతో ఆమె కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు కుమార్తె మృతిని తట్టుకోలేక గుండెలవిసేలా విలపించారు. అత్తింటి వారి వేధింపులు తాళలేకే గౌతమి ఆత్మహత్య చేసుకుందని తండ్రి రమణయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై తన్నీరు నాగరాజులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నెల్లూరుకు తరలించారు.


గౌతమి మృతదేహం

తల్లిదండ్రులు మందలించారని..

తోటపల్లిగూడూరు: తల్లిద్రండులు మందలించారని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం శివరామపురంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై శివకృష్ణారెడ్డి కథనం మేరకు.. మండపం పంచాయతీ శివరామపురం గ్రామానికి చెందిన పేడూరు వెంకటరమణయ్య – కామేశ్వరమ్మ దంపతులకు కుమారుడు గణేష్(17), ఓ కుమార్తె ఉన్నారు. కుమార్తెకు వివాహం కాగా అవివాహితుడైన గణేష్ తల్లిదండ్రులు వద్ద ఉంటున్నాడు. కొంతకాలం నుంచి అతను ఇంట్లో పెద్దల మాట వినకుండా అల్లరిచిల్లరగా తిరుతున్నాడు. ఈ క్రమంలో బుధవారం తల్లిదండ్రులు గట్టిగా మందలించారు. దీంతో మనస్థాపం చెందిన గణేష్ గురువారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకున్నాడు. కుటుంబసభ్యులు గుర్తించి కొన ఊపిరితో ఉన్న గణేష్‌ను స్థానికుల సాయంతో నెల్లూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం నెల్లూరులోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు తరలించారు.

రెండుచోట్ల ఇసుక డంప్‌ల గుర్తింపు

తడ: తమిళనాడుకు ఇసుక తరలిస్తున్న వారిని అరెస్ట్ చేసినట్లు తడ ఎస్సై దాసరి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సరిహద్దు గ్రామం కారూరు పరిసరాల్లో రెండుచోట్ల దాచి ఉంచిన ఇసుక డంప్‌లను గుర్తించామన్నారు. ఇసుకను తీసుకువస్తున్న ఐదు ట్రాక్టర్లను పట్టుకుని ఆ వాహనాల యజమానులు, డ్రైవర్లను అరెస్ట్ చేసి కోర్టుకు పంపామన్నారు. పట్టుబడ్డ వాహనాలను ఏడీ మైన్స్‌కి అప్పగిస్తామని, తొలి తప్పుకు ఏడీ, మైన్స్ రూ.లక్ష జరి మానా విధిస్తారన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి

పెళ్లకూరు: మండలంలోని పునబాక గ్రామానికి చెందిన షేక్ బడేసాహిబ్ (54) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందాడు. ఈ విషయం రెండురోజుల తర్వాత వెలుగు చూసింది. స్థానికుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి.. సాహిబ్ రెండురోజుల క్రితం వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు పొలాల వద్ద ఉన్న నేలబావిలో పడిపోయాడు. అతను ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల గాలించారు. గురువారం బావిలో తేలిన శవాన్ని స్థానికులు గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతదేహం బాగా ఉబ్బిపోయింది. మృతుడికి భార్య, కుమారుడున్నారు.

లైంగిక వేధింపుల కేసులో ఒకరికి రెండేళ్ల జైలు

నెల్లూరు(లీగల్): కోరిక తీర్చాలంటూ మహిళ వెంటపడి దాడి చేశాడని నమోదైన కేసులో నెల్లూరు సురేంద్ర అనే వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ నెల్లూరు రైల్వే కోర్టు న్యాయమూర్తి అరుణశ్రీ గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. ముత్తుకూరు మండలం పిడతాపోలూరు గ్రామ మజారా కట్ట కింద వడ్డిపాళెం గ్రామంలో నెల్లూరు అనూష భర్త చనిపోవడంతో పిల్లలతో ఒంటరిగా నివస్తోంది. అదే గ్రామానికి చెందిన సురేంద్ర ఆమెను తరచూ తన కోరిక తీర్చాలని ఆమెను లైంగిక వేధింపులకు గురిచేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో 2016 సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో అనూష చిల్లర దుకాణానికి వెళ్లి వస్తుండగా సురేంద్ర బైక్‌పై ఆమెను వెంబడించి కోరిక తీర్చాలని అడిగాడు. అనూష నిరాకరించడంతో దాడి చేశాడు. దీంతో బాధితురాలు అదేరోజు ముత్తుకూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో నిందితుడిపై నేరం రుజువు కావడంతో పైమేరకు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ కళావతి వాదించారు.

బాలికపై అత్యాచారయత్నం

■ కారులో తీసుకెళ్లిన ఆటో డ్రైవర్
■ రూరల్ పోలీసుల అదుపులో నలుగురు యువకులు

కావలిరూరల్:

బాలికపై అత్యాచారయత్నం చేశారని ఆరోపణలపై గురువారం రాత్రి కావలి రూరల్ పోలీసులు నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు, బాధితురాలి కుటుంబసభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాలికకు అదే పాఠశాలకు విద్యార్థులను తీసుకువచ్చే ఆటో డ్రైవర్ కౌషిక్‌కు పరిచయం ఉంది. ఈ క్రమంలో గురువారం కౌషిక్ బాలికకు మాయమాటలు చెప్పి కారులో టీచర్స్ కాలనీ వద్దకు తీసుకువెళ్లాడు. కౌషిక్ ముగ్గురు స్నేహితులు అక్కడికి చేరుకుని కారులోకి ఎక్కారు. బాలికను బలవంతం చేయబోతుండగా స్థానికులు గుర్తించి వారిని అడ్డుకుని రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు యువకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కాగా ఆటో డ్రైవర్ తనకు, బాలికకు మధ్య ప్రేమ వ్యవహారం ఉన్నట్లు పోలీసులకు చెప్పినట్లు సమాచారం.

ఫేస్‌బుక్‌లో పోలీసులపై ఆరోపణలు

■ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిపై ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు
■ ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్న నాయకులు
■ కావలి బీజేపీలో కలకలం

కావలిరూరల్:

కావలిలో పోలీసులపై ఆరోపణలు చేస్తూ ఫేస్‌బుక్‌లో పెట్టిన పోస్ట్ దుమారం రేపింది. బీజేపీ పట్టణాధ్యక్షుడు వింతా వెంకట రంగారెడ్డి కుటుంబసభ్యుల ఫిర్యాదుతో బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గుంజి ప్రసన్నకుమార్‌పై కావలి రెండో టౌన్ పోలీసు స్టేషన్‌లో ఐటీ యాక్ట్ కింద గురువారం కేసు నమోదుచేశారు. వివరాలిలా ఉన్నాయి. బుధవారం రాజ్ రాజ్ అనే ఫేస్‌బుక్ అకౌంట్ నుంచి పోలీసులపై పలు ఆరోపణలు చేస్తూ ఒక పోస్ట్ వచ్చింది. దీనిని పెట్టిన రాజ్ రాజ్ అనే అకౌంట్‌కు రంగారెడ్డి సోదరుడి కుమారుడు శ్రీనివాసులురెడ్డి ఫొటో ప్రొఫైల్‌గా పిక్‌గా ఉంది. ఈ విషయం వారికి తెలిసి అకౌంట్‌ను పరిశీలించారు. అందులో ఫోన్ నంబర్ ఉండటంతో దాని ఆధారంగా రంగారెడ్డి కుటుంబసభ్యులు ప్రసన్నకుమార్ ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో అతను ఇంట్లో లేకపోవడంతో ప్రసన్న సోదరుడు, తండ్రితో గొడవ పడ్డారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న ఒకటో పట్టణ పోలీసులు అక్కడికి చేరుకుని అందర్నీ పంపించి వేశారు. ప్రసన్న అన్నను, తండ్రిని స్టేషన్‌కు తీసుకెళ్లి కాసేపటి తర్వాత పంపేశారు. రెండోటౌన్ పోలీసు స్టేషన్‌లో శ్రీనివాసులురెడ్డి ఫిర్యాదు చేయడంతో ప్రసన్నపై ఎస్సై చల్లా వాసు గురువారం ఐటీ యాక్ట్ కింద కేసు నమోదుచేశారు. దీంతో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, కావలి మున్సిపల్ వైస్ చైర్మన్ గుండ్లపల్లి భరత్‌కుమార్, కొందరు నాయకులు డీఎస్పీ కె.రఘుని కలిసి ప్రసన్నను కుట్రపూరితంగా కేసులో ఇరికించారని చెప్పారు. అనంతరం రంగారెడ్డి కుటుంబసభ్యులకు మద్దతుగా మరికొందరు బీజేపీ నాయకులు డీఎస్పీని కలిసి ప్రసన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మొత్తంగా ఈ వ్యవహారం బీజేపీలో అలజడి సృష్టించింది. కాగా రంగారెడ్డికి ప్రసన్నకు గతంలో గొడవలున్నాయి. ఈ నేపథ్యంలో అతను నకిలీ ఫేస్‌బుక్ ఖాతా తెరిచి పోలీసులపై ఆరోపణలు చేశాడని ప్రచారం జరుగుతోంది.

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

మేఘనను ఆదర్శంగా తీసుకోవాలి

నెల్లూరు(దర్గామిట్ట): విద్యార్థులు కావలి మేఘనను ఆదర్శంగా తీసుకోవాలని ఆర్ఐఓ బాబూజాకబ్ పేర్కొన్నారు. హిందీ భాషలో చిన్న వయస్సులోనే డిగ్రీ పట్టా పొంది రాష్ట్ర స్థాయిలో పేరుపొందడాన్ని అభినందించారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన మేఘన అభినందన సభలో ఆయన మాట్లాడారు. నగరంలోని వెంకటేశ్వరపురానికి చెందిన మేఘన తొమ్మిదో తరగతిలోనే హిందీ డిగ్రీ పట్టా పొంది ప్రతిభ కనబర్చిందని, దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించే పరీక్షల్లో ప్రతిభ చూపుతూ డిగ్రీతో సమానమైన విశారద, పూర్వార్థ, ఉత్తరార్థ్, ప్రవీణ హిందీ కోర్సుల్లో సత్తా చాటి విజేతగా నిలవడంపై అభినందించారు.



మేఘనకు సన్మానం

అనంతరం మేఘనను సత్కరించి, రూ.రెండు వేల నగదును అందజేశారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాశ్, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రాజన్, హనూక్, విద్యార్థిని తల్లిదండ్రులు కావలి స్నేహలత, రాధాకృష్ణ పాల్గొన్నారు.

విజయా డెయిరీ కో ఆపరేటివ్ అధ్యక్షుడిగా కృష్ణమోహన్



నెల్లూరు(వీఆర్సీ సెంటర్): విజయా డెయిరీ ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పాలకవర్గానికి జరిగిన డైరెక్టర్ల ఎన్నికల్లో 8 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం తొమ్మిది మంది డైరెక్టర్ల స్థానాలకు తొమ్మిదే నామినేషన్లు రావడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి మహబూబ్‌ఖాన్ ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లలో అధ్యక్షుడిగా కృష్ణమోహన్‌ను ఎన్నుకున్నారు. ఈయన విజయా డెయిరీలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఎన్నికల్లో బీఎమ్మెస్, సీఐటీయూ, టీఎన్టీయూసీ ట్రేడ్ యూనియన్లు కృష్ణమోహన్‌కు సంపూర్ణ మద్దతు తెలిపాయి. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లలో మధుసూదన్‌రెడ్డి, దుర్గారావు, శ్రీనివాసులు, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, శ్రీరామ్మూర్తి, నారాయణ, కోమలి ఉన్నారు. ట్రేడ్ యూనియన్ల నాయకులు వెంకటేశ్వర్లు, శివకుమార్, రామలింగయ్యకు డైరెక్టర్లు ధన్యవాదాలు తెలిపారు.

12 నుంచి సంక్రాంతి సెలవులు

నెల్లూరు (టౌన్): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఈ నెల 12 నుంచి 20 వరకు రాష్ట్ర ప్రభుత్వం సంకాంత్రి సెలవులను ప్రకటించిందని డీఈఓ శామ్యూల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జన్మభూమి దృష్ట్యా ఈ నెల 11న పాఠశాలలను నిర్వహించాలని, 22 నుంచి పాఠశాలలు పునఃప్రారంభమవుతాయని చెప్పారు.

సోమశిలలో 37.55 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో గురువారం సాయంత్రానికి 37.55 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి 284 క్యూసెక్కుల వంతున ప్రవాహం వచ్చి చేరుతోంది. జలాశయం నుంచి పెన్నార్ డెల్టాకు 2300 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ఉత్తర, దక్షిణ కాలువలకు 450 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 93.568 మీటర్ల నీటిమట్టం నమోదైంది. సగటున 116 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో వృథా అవుతోంది.

కండలేరులో 16.54 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం నాటికి 16.54 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయ ఈఈ కృష్ణకుమార్ తెలిపారు. సాగు, తాగునీటికి సత్యసాయి గంగ కాలువ ద్వారా రెండు వేలు, పిన్నేరు వాగుకు 150, మొదటి బ్రాంచ్ కాలువకు 50, లోలెవల్ స్లూయిస్‌కు 170, ఎడమ కాలువకు 120 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నామని వివరించారు.

బీఎస్ఎన్ఎల్ నైట్ కాలింగ్‌లో మార్పు

నెల్లూరు(మినీబైపాస్): బీఎస్ఎన్ఎల్ నైట్ కాలింగ్‌లో మార్పులు చేసినట్లు సంస్థ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ రవిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ల్యాండ్‌లైన్, బ్రాడ్ బ్యాండ్, కాంబో మరియు ఫైబర్ టు ఫోన్ వినియోగదారులకు నైట్ ఉచిత కాలింగ్ సౌకర్యం రాత్రి తొమ్మిది నుంచి ఉదయం ఏడు గంటల వరకు ఉండేదని, అయితే ఈ నెల ఒకటి నుంచి రాత్రి 10.30 నుంచి ఉదయం ఆరు గంటల వరకు మార్పు చేసినట్లు చెప్పారు.

10 నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నాయుడుపేట టౌన్: మండల పరిధిలోని గొట్టిప్రోలులో పరసా పండయ్య, రోశమ్మ జ్ఞాపకార్థం గ్రామ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి మూడు రోజుల పాటు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.20,116, రూ.15,116, రూ.7,116 అందించనున్నామని చెప్పారు. ప్రత్యేక ప్రతిభ చూపిన క్రీడాకారులకు బహుమతులను ప్రదానం చేయనున్నామని వెలడించారు. పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన వసతిని కల్పించనున్నామని, పాల్గొనాలనుకునే వారు ఈ నెల తొమ్మిదిలోపు పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 94947 98084, 94940 92271 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

నెల్లూరు వాతావరణం

గరిష్టం: 31.1°/ కనిష్టం: 22.8°

నేడు
తేలికపాటి గాలులు వీస్తాయి.
ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది.
గరిష్టం 32 డి.సె. కనిష్టం 23 డి.సె.

శనివారం
చిరుగాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం వాతావరణం వేడిగా ఉంటుంది.
గరిష్టం 31 డి.సె. కనిష్టం 22 డి.సె.

ఆదివారం
తేలికపాటి గాలులు వీస్తాయి.
ఉదయం ఆహ్లాదంగా ఉంటుంది.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 33 డి.సె. కనిష్టం 24 డి.సె.

తిరుమల సమాచారం

తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం

నెల్లూరు బులియన్

బంగారం	
ఒక గ్రాము	రూ.2,816
సవర	రూ.22,528
వెండి కిలో	రూ.41,800
గ్రాము రిటైల్ ధర	రూ.41.80

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు

బ్రాయిలర్	₹ 98
లేయర్	₹ 56
బ్రాయిలర్ చికెన్	₹160
స్కిన్‌లెస్ చికెన్	₹ 188
లేయర్ చికెన్	₹ 95

నిమ్మ ధరలు(బస్తా)

	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	550	1000	300
గూడూరు	600–800	900–1800	300–600

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ–కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
30.2°/16.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర


www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	న్యూస్ ఫీచర్
మ.02.30	హెల్త్ ప్లస్
సా.04.30	హ్యాపీ జర్నీ
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే



పెద్దల పండగకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

- నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్

నెల్లూరు(సెంట్రల్): బోడిగాడితోట హిందూ శ్మశాన వాటికలో పెద్దల పండగకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్ అధికారులకు సూచించారు. 5వ డివిజన్‌లోని బోడిగాడితోటలోని హిందూ శ్మశాన వాటికలో పెద్దల పండగ ఏర్పాట్లను గురువారం ఎమ్మెల్యే అనిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగలో భాగంగా నిర్వహించే పెద్దల పండగకు నగర ప్రజలు తమ పెద్దలకు దుస్తులు, పిండివంటలు సమర్పించేందుకు శ్మశానానికి వస్తారని తెలిపారు. నగర పాలక సంస్థ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలన్నారు. గత ఏడాదికన్నా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. పార్కింగ్‌కు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. తాగునీరు, ఇతర సౌకర్యాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ ఓబిలి రవిచంద్ర, నాయకులు పోలంరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, వందవాసి రంగ, సిద్దు రమణారెడ్డి, ఎన్ అశ్వద్ధామ, పాడేటి పెంచలయ్య, కాశిరెడ్డి, కిరణ్, జయకృష్ణ, బషీర్, పీ అఖిల్, తిప్పిరెడ్డి రఘురామిరెడ్డి, వంగాల శ్రీనివాసులురెడ్డి, పఠాన్ ఫయాజ్‌ఖాన్, ఈటెల మల్లికార్జున్ పాల్గొన్నారు.



పెద్దల పండగ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిల్

ఉత్తమ ఉపాధ్యాయినులకు సన్మానం

నెల్లూరు (టౌన్): సావిత్రిభాయి పూలే జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదిత్యనగర్‌లోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో గురువారం ఉత్తమ ఉపాధ్యాయినులు జమునారాణి, శైలజను సత్కరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్ మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే సామాజిక సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నెరసం ప్రధాన కార్యదర్శి పాతూరి అ న్నపూర్ణ, ఆచార్య ఆదిత్య, చెన్నై ఆస్పత్రి ఇన్ఫర్మేషన్ సెంటర్ రమేష్, శైలజ, గాయత్రి పాల్గొన్నారు.

తైక్వాండోలో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు అభినందన

నెల్లూరు రూరల్: ఇటీవల కేరళలో జరిగిన 32వ జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో వేదాయపాళెంలోని శ్రీసాయి మహావిద్యాలయ స్కూల్ విద్యార్థులు ప్రతిభకనబరిచారు. గురువారం డీఈఓ కార్యాలయంలో డీఈఓ శ్యామ్యూల్ ప్రతిభకనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ టీ నారాయణ మాట్లాడుతూ జాతీయ తైక్వాండో పోటీల్లో ఆరోతరగతి విద్యార్థులు వై విశ్వంత్ వెండిపతకం, కే గీతప్రియ రజిత పతాకాన్ని సాధించినట్లు తెలిపారు.

మరికొన్ని జోన్ వార్తలు 12లో

సీఎం సభా స్థల పరిశీలన



నెల్లూరు రూరల్: కోడూరుపాడులో శనివారం నిర్వహించనున్న జన్మభూమి మాఊరు కార్యక్రమానికి సీఎం చంద్రబాబునాయుడు హాజరవుతున్న నేపథ్యంలో అధికారులు సభ స్థలాన్ని యుద్ధప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. టీడీపీ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సభా స్థలాన్ని గురువారం పరిశీలించారు. సభా స్థల ఏర్పాట్లపై అధికారులను ఆరా తీశారు. నెల్లూరు ఆర్డీఓ హరిత, తహసీల్దార్ ముత్యం నరసింహులు, ఎంపీడీఓ వసుమతి, డీసీసీబీ డైరెక్టర్ కోడూరు కమలాకర్‌రెడ్డి ఉన్నారు.

మంద కృష్ణమాదిగను విడుదల చేయాలి



నెల్లూరు రూరల్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని అఖిలపక్ష పార్టీల నేతలు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో మంద కృష్ణ మాదిగ అక్రమ అరెస్ట్‌పై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మంద పెంచలయ్య, సీపీఐ నాయకులు రామరాజు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రఘురాం ముదిరాజ్, ఆమ్‌ఆద్మీపార్టీ నాయకులు సంధానిబాషా, బట్టరాజ సంఘం కార్యదర్శి చంద్రశేఖర్‌రాజు, దళిత నేత పూర్ణప్రకాష్,పాల్గొన్నారు.

చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి



మాట్లాడుతున్న ఉల్లిపాయల శంకరయ్య

నెల్లూరు రూరల్: చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగితేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య అన్నారు. నగరంలోని కరెంటాఫీస్ సెంటర్‌లోని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో మహిళా విభాగ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లును చట్టసభల్లో ఆమోదించాలన్నారు. మహిళలపై లైంగికదాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రాజేరి, అమృత, సుజాత, దొరబాబు, అంజయ్య, అనిల్‌కుమార్, వినీత, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

యానిమేషన్-3డీపై శిక్షణ



యానిమేషన్‌పై శిక్షణ ఇస్తున్న చంద్రశేఖర్

నెల్లూరు (టౌన్): నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో యానిమేషన్-3డీ అంశంపై మూడ్రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ సభ్యుడు కే చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నూతన సాంకేతిక టెక్నాలజీని ఉపయోగించి విదేశాల్లో నిర్మిస్తున్న యానిమేషన్ చిత్రాలకు మంచి డిమాండ్ ఉందన్నారు. ఇటీవల కాలంలో సంచలనం సృష్టించిన బాహుబలి చిత్రమే నిదర్శనమని చెప్పారు. భవిష్యత్తులో యానిమేషన్ కోర్సు చదివిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. బాహుబలి చిత్రానికి యానిమేషన్ విభాగంలో పనిచేసిన తన అనుభవాన్ని విద్యార్థులకు వివరించారు. కళాశాల మేనేజింగ్ సెక్రటరీ వినయ్‌కుమార్, డైరెక్టర్ ఏవీఎస్ ప్రసాద్, ప్రిన్సిపల్ జీ శ్రీనివాసుల రెడ్డి, కంప్యూటర్ సైన్ హెచ్‌ఓడీ గీతావాణి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రిలేదీక్ష



నెల్లూరు(దర్గామిట్ట): ఎస్సీవర్గీకరణ సాధనకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చేపట్టిన ఉపవాస దీక్షకు మద్దతుగా కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రారంభించిన రిలేదీక్ష గురువారం మూడోరోజుకు చేరింది. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బర్రె ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ ఉపవాస దీక్ష చేపడుతున్న మంద కృష్ణమాదిగను తెలంగాణ ప్రభుత్వం అరెస్ట్ చేసి జైలుకు పంపడం అన్యాయమన్నారు. మందకృష్ణ మాదిగను విడదల చేయాల ని డిమాండ్ చేశారు. నాయకులు మన్నేపల్లి సురేంద్ర మాదిగ, గంగపట్నం రామయ్య మా దిగ, దర్శిగుంట చంద్రశేఖర్, రమణయ్య పాల్గొన్నారు.

అన్యాయాన్ని ప్రశ్నించిన వైఎస్సార్సీపీ కార్యకర్తలపై మంత్రి అసహనం

ముత్తుకూరు: జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో భాగంగా మామిడిపూడి గ్రామసభలో గురువారం సాయంత్రం మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రసంగిస్తుండగా, సమస్యలను ప్రస్తావించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై అసహనం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల రుణాలను కేవలం అధికార పార్టీకి వారికే ఇస్తున్నారని, స్థానికంగా ఉన్న అర్హులకు అందడం లేదని కాకి రవి, గౌస్‌బాషా, తదితర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంత్రికి తెలిపారు. దీంతో సోమిరెడ్డి ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా, మంత్రితో ఎలా మాట్లాడాలో తెలియదా అంటూ తీవ్ర అసహనం వెలిబుచ్చారు. అనర్హులకు రుణాలిచ్చారంటూ ఫిర్యాదు చేయగా, రుణాలు పొందిన వారు అనర్హులని రాసివ్వగలవా అంటూ కోపంగా ప్రశ్నించారు. ఇంతలో టీడీపీ నాయకులు, పోలీసులు జోక్యం చేసుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పక్కకు తీసుకెళ్లారు.

సిలికా తవ్వకాల అడ్డగింత



అంతర్గత రోడ్డును తవ్వి నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

చిల్లకూరు: తీర ప్రాంతంలోని సిలికా గనుల్లో లీజులు పొందిన వారు ఇష్టానుసారంగా యంత్రాలతో తవ్వకాలు చేపడుతుండటంతో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో పాటు సాగు, తాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తోందంటూ పలు గ్రామాల ప్రజలు కొంతకాలంగా ఆందోళన చేస్తున్నారు. తాజాగా ఏరూరు సమీపంలోని ఓ సిలికా మైన్‌లో యంత్రాలతో తవ్వకాలు చేపట్టడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసి యంత్రాలను గురువారం అడ్డుకున్నారు. అంతర్గత రోడ్డును తవ్వి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గతంలో కలెక్టర్‌గా శ్రీకాంత్ ఉన్న సమయంలో ఏరూరులో సిలికా గనుల లీజుదారులు ఏ విధంగా తవ్వకాలు జరుపుతున్నారనే విషయాలను పరిశీలించి నిబంధనలను అతిక్రమించిన ఒక మైన్‌ను రద్దు చేశారని, అదే విధంగా ప్రస్తుతం ఉన్న మైన్లను పూర్తిగా రద్దు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామానికి సమీపంలోని మైన్‌లో యంత్రాలతో కాకుండా కూలీలతో పనులు చేయించుకోవాలని పలు మార్లు కోరినా, ఖాతరు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మైన్‌కు సమీపంలో ఉన్న శ్మశానం కూడా పూర్తిగా దెబ్బతినిందన్నారు. యంత్రాలతో తవ్వకాలు చేపట్టకుండా కూలీలతో పనులు చేయించేలా ఆదేశించాలని డిమాండ్ చేశారు.

పక్షుల కేంద్రంలో ఎమ్మెల్సీ విఠపు



దొరవారిసత్రం: మండలంలోని నేలపట్టు పక్షుల కేంద్రాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం గురువారం సందర్శించారు. కేంద్రంలో విడిది చేసే విహంగాలను తిలకించడంతో పాటు ప్రస్తుతం సందర్శకుల కోసం జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. పర్యావరణానికి హాని కలగకుండా కేంద్రంలో పనులు చేయాలని ఫారెస్ట్ సిబ్బందికి సూచించారు. యూటీఎఫ్ మండల ఉపాధ్యాయ సంఘ నేతలు ఆయన్ను కలిశారు.

అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి



కోవూరు: అతిగా మద్యం సేవించి ఫిట్స్ రావడంతో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని చంద్రమౌళీనగర్ సమీపాన గురువారం చోటు చేసుకోంది. పోలీసుల కథనం మేరకు.. కోవూరు కోనేటికయ్యలు ప్రాంతానికి చెందిన కల్లూరు శ్రీహరి(50) పడుగుపాడు సమీపంలో ఓ క్లబ్‌లో పనిచేస్తున్నారు. బుధవారం పూటుగా మద్యం సేవించడంతో క్లబ్ నిర్వాహకులు ఆయన్ను నివాసంలో విడిచిపెట్టి తిరిగి వెళ్లిపోయారు. కుటుంబసభ్యులు ఆదమర్చిన సమయంలో మద్యం మత్తులో ఉన్న శ్రీహరి ఇంటి నుంచి బయటకెళ్లారు. కుటుంబ సభ్యులు సమీప ప్రాంతాల్లో వెతికినా జాడ తెలియరాలేదు. గురువారం రాత్రి చంద్రమౌళీనగర్ సమీపంలో కొత్త కాలువ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందనే విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు అక్కడికి చేరుకొని పరిశీలించగా, శ్రీహరి మృతదేహాన్ని గుర్తించారు. శ్రీహరికి గతంలోనే ఫిట్స్ ఉండటంతో దాని వల్లే మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. ఎస్సై వెంకట్రావు విచారణ జరుపుతున్నారు.

పోర్టును అడ్డుకుంటున్న టీడీపీ నాయకులు



వేణుగోపాల్‌రెడ్డిని సత్కరిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

■ కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి

కావలి: అధికారంలో ఉన్న టీడీపీ నాయకుల చేతగాని తనం వల్లే కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రామాయపట్నం పోర్ట్ కమ్ షిప్ యార్డ్ నాలుగేళ్లుగా అతిగతీ లేకుండా పోయిందని సాధన సమితి కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ సలహా మండలి సభ్యుడు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీలో పదవి పొందిన అనంతరం గురువారం కావలి వచ్చిన ఆయన్ను స్థానిక పార్టీ నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో పూర్తిగా వెనుబడిన మెట్ట ప్రాంతం కావలి, ఉదయగిరి నియోజకవర్గాలుగా ప్రభుత్వ రికార్డులే చెప్తున్నాయన్నారు. ఈ ప్రాంతం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే ఉన్న ఒకే ఒక్క అవకాశం కావలి వద్ద ఉన్న సముద్ర తీరంలో రూ.7,500 కోట్లతో రామాయపట్నం పోర్ట్ కమ్ షిప్ యార్డ్ నిర్మాణమే దిక్కని చెప్పారు. దీని కోసం పోర్ట్ కమ్ షిప్ యార్డ్ సాధన కమిటీ ద్వారా నెల్లూరు, ఒంగోలు ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి 20 కిలోమీటర్ల పాదయాత్రలో పాల్గొన్నారని వంటేరు గుర్తు చేశారు. ఎంపీలు మేకపాటి, వైవీ సుబ్బారెడ్డి పార్లమెంట్‌లో ఈ అంశంపై పలు మార్లు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారని, లేఖలూ రాశారని వెల్లడించారు. దీంతో కేంద్ర ప్రభుత్వం దుగ్గరాజపట్నం వద్ద పోర్టు నిర్మాణానికి సాంకేతికంగా సవాలక్ష అవరోధాలు ఉన్నాయని, మరో ప్రదేశాన్ని సూచిస్తే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. ప్రస్తుతం దీనిపై నిర్ణయం తీసుకోవాల్సిన సీఎం చంద్రబాబును అడగాల్సిన టీడీపీ నాయకులు కృష్ణపట్నం పోర్టుతో లోపాయికారీ ఒప్పందంతో అడగడం లేదన్నారు. కావలిలో టీడీపీ నాయకుడిగా ఉన్న బీద మస్తాన్‌రావు తన వ్యక్తిగత వ్యాపార సామ్రాజ్యాన్ని పెంచుకుంటున్నారే గానీ, కావలి బాగు కోసం రామాయపట్నం పోర్ట్ కమ్ షిప్ యార్డ్ గురించి చిన్న అర్జీని కూడా ఇవ్వలేదన్నారు. పోర్ట్ కమ్ షిప్ యార్డ్ సాధించేందుకు కావలి, ఉదయగిరి ప్రాంతాలతో పాటు ప్రకాశం జిల్లాలోని కందుకూరు ప్రాంతాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి పోరాటం చేయనున్నామని ప్రకటించారు. రెండు రోజుల్లో పూర్తి స్థాయి కమిటీని ప్రకటించి, మోటార్‌సైకిళ్లతో ర్యాలీలు, నిరాహార దీక్షలు చేస్తామని ఆయన తెలిపారు.

జన్మభూమి సభ బహిష్కరణ



గ్రామస్తుల నిరసన

రాపూరు: మండలంలోని బొజ్జనపల్లిలో గురువారం జరిగిన జన్మభూమి సభను ప్రజలు బహిష్కరించి నిరసన తెలిపారు. జన్మభూమి సభను నిర్వహించేందుకు తహసీల్దార్ బృందం బొజ్జనపల్లి చేరుకుంది. రావిగుంటపల్లి, పులిగిలపాడు, బొజ్జనపల్లి, వీరాయిపాళెం ,గ్రామాలకు చెందిన ప్రజలు అక్కడికి చేరుకుని జన్మభూమిని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. పంచాయతీ పరిధిలో కోస్టల్ వేస్ట్ మేనేజ్‌మేంట్ పరిశ్రమను వెంటనే రద్దు చేయాలని, పరిశ్రమను ఏర్పాటు చేస్తే ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయని మండిపడ్డారు. సభ వద్ద నినాదాలు చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు రంగప్రవేశం చేసి ప్రజలకు సర్దిచెప్పారు. అనంతరం తహసీల్దార్ అనూరాధ మాట్లాడారు. పరిశ్రమ ఏర్పాటు విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అక్కడ పనులను నిలిపేయాల్సిందిగా సూచించామన్నారు. సర్పంచ్ పెంచలనరసయ్య, ఉపఎంపీపీ రత్నం, టీడీపీ మండలాధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

దళితులకు ఆలయ ప్రవేశం కల్పించిన తహసీల్దార్



చిట్టమూరు: ఆలేటిపాడులో తహసీల్దార్ చంద్రశేఖర్ గురువారం దళితులకు ఆలయ ప్రవేశం కల్పించారు. గ్రామంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలేటిపాడు దళితవాడకు చెందిన సగుటూరు రమణయ్య అనే వ్యక్తి జన్మభూమి సభలో తమను గ్రామంలో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలోకి వెళ్లనీయడం లేదని తెలిపారు. గ్రామంలో నాలుగేళ్ల క్రితం వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించారని, అప్పటి నుంచి దళితులకు ఆలయ ప్రవేశం లేకుండా చేస్తున్నారన్నారు. స్పందించిన తహసీల్దార్ వెంటనే చిట్టమూరు ఎస్సై వేణుగోపాల్‌ను పిలిపించారు. ఎంపీపీ మంజులమ్మ, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎస్సైలు గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ తలుపులు తీయించి దళితులకు ఆలయ ప్రవేశం కల్పించారు. ఆలయంలో పూజలు చేయించి, అర్చకులతో తీర్థ ప్రసాదాలను పంపిణీ చేయించారు. ఆలేటిపాడు దళితవాడ వాసులు తహసీల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యానైపుణ్యాభివృద్ధి సదస్సు

ఆత్మకూరు: వెనుకబడిన విద్యార్థులకు సాంకేతిక విద్యాభివృద్ధిలో మెళకువలు, అవగాహనపై ప్రత్యేక సదస్సును ఉదయగిరిలోని మెరిట్స్ కళాశాలలో ఈ నెల 8న నిర్వహించనున్నట్లు సంస్థ యాజమాన్యం గురువారం తెలిపింది. ఉదయగిరిలోని మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఉదయం 9 నుంచి నిర్వహించనున్న సదస్సులో ప్రముఖ వక్తలు షఫీ, సత్యవాణి, సుధీర్‌కుమార్, ప్రాసమణి, కృష్ణయ్య, తదితరులు పాల్గొని సాంకేతిక విద్యలో మెళకువలపై అవగాహన కల్పించనున్నారని చెప్పారు. సదస్సులో పాల్గొనే విద్యార్థులకు ఉచిత ప్రవేశం, భోజన వసతిని కల్పించనున్నామని వివరించారు.

సైదాపురంలో బీజేపీ నేతల రాస్తారోకో



సైదాపురం బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో

సైదాపురం: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మరుగుదొడ్లు, ఉపాధి హామీ పథకాల్లో భారీ ఎత్తున అవినీతికి పాల్పడిన అధికారులను వెంటనే అరెస్ట్ చేసి, వారి ఆస్తులను జప్తు చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. సైదాపురంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం బస్టాండ్ నుంచి పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసనలో సురేష్‌రెడ్డి మాట్లాడారు. మరుగుదొడ్ల నిర్మాణంలో జిల్లాలో సుమారు రూ.100 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. నిర్మాణాలు జరగకుండానే అధికారులు, ఎన్జీఓలు అక్రమాలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఎంపీడీఓ, మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు నాయకుల కలిసి కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు. భారీ ఎత్తున అవినీతి జరిగినా ఉన్నతాధికారులు మాత్రం సంబంధిత అధికారులనే విచారణాధికారులుగా నియమించడం ఏమిటని ప్రశ్నించారు. మండలంలోని కోమటిగుంటరాజుపాళెం, తలుపూరు, రామసాగరం, చాగణం, తదితర గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో లబ్ధిదారుల పేర్లతో నిధులను కాజేశారన్నారు. ఎంపీడీఓ విజయ్‌కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేయాలంటూ నినాదాలు చేశారు. బీజేపీ నాయకులు మారుతికుమార్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు చాంద్‌ఖాసిం, నాయకుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర హీనుడుగా చంద్రబాబు

సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు(సెంట్రల్): రాష్ట్ర ప్రజలను అన్ని విధాలా మోసం చేస్తున్న సీఎం చంద్రబాబు చరిత్ర హీనుడుగా మిగిలిపోతారని వైఎస్సార్ సీపీ నెల్లూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. నగరంలోని మాగుంట లే–అవుట్‌లోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదో విడత జన్మభూమి అంటూ ప్రభుత్వం ఆర్భాటం చేస్తోందని, అంతకు ముందు ప్రత్యేక గ్రీవెన్స్ అంటూ టీడీపీ నాయకులు హడావుడి చేసి, వేల మంది వద్ద వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారన్నారు. ఈ జన్మభూమిలో ఏ ఒక్క సమస్యనైనా పరిష్కరించారా అని ప్రశ్నించారు. మంత్రిగా ఉన్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో కూడా ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు. రేషన్ కార్డులు, పింఛన్ల కోసం వేల మంది దరఖాస్తు చేసుకుంటే వాటిలో కనీసం 10 శాతం కూడా పరిష్కరించలేదన్నారు. పోలవరం, అమరావతి అంటూ ప్రగల్భాలు పలకడం కాదని, పేదలకు సంక్షేమ పథకాలు సరిగా అందేలా చూడాలని హితవు పలికారు. చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలివ్వడం తప్ప చేసింది మాత్రం శూన్యం అన్నారు. ఈ మధ్య కాలంలో చంబు చచ్చిపోయిందని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి, చంబుకు శవయాత్ర కూడా చేయించిందన్నారు. రాష్ట్ర చిహ్నంగా కలశం ఉండేది కూడా చంబే అని, ఏ విధంగా చంబు చచ్చిపోయిందని చెబుతారని ప్రశ్నించారు. చంబు చచ్చిపోలేదని చంద్రబాబు నుంచి టీడీపీ నాయకులు మరుగుదొడ్ల విషయంలో చేసిన దోపిడీని చూసి చంబే ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు గిట్టుబాటు ధరలేక, పేదలకు సంక్షేమ పథకాలు అందక, విద్యా సంస్థల యాజమాన్యాల వేధింపులు తాళలేక విద్యార్థినులు ఆత్మహత్యలు చేసుకుం టున్నారన్నారు. వీటి విషయం ప్రభుత్వం పట్టించుకోకుండా చంబు చచ్చిపోయిం దంటూ చెప్పడం సిగ్గుచేటన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పుతో చంద్రబాబు చంబు పట్టుకుని పరుగెత్తేరోజు వస్తుందని ఎద్దేవా చేశారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎం.వెంకటశేషయ్య, ప్రదీప్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు

నెల్లూరు(పొగతోట): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 6వ తేదీన జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గురువారం జాయింట్ కలెక్టర్ ఎ.మహమ్మద్ ఇంతియాజ్, నెల్లూరు ఆర్డీఓ హరిత ఇతర అధికారులు కాకుటూరు, కొడూరుపాడులో సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. వెంకటాచలం మండలం కాకుటూరులో విక్రమ సింహపురి యునివర్సిటీ భవనలను సీఎం ప్రారంభించనున్నారు. కాకుటూరులో హెలిప్యాడ్ నిర్మించారు. నెల్లూరు మండలం కొడూరుపాడులో జన్మభూమి–మా ఊరు కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారు. జన్మభూమి సభ నిర్వహించే ప్రాంతాన్ని సిద్ధం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. సభ జరిగే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నారు. సీఎం పర్యటన, సభ జరిగే ప్రాంతంలో డ్రోన్ కెమెరాలతో పరిశీలించనున్నారు. వేదిక ఏర్పాటు, గ్రామ సభ నిర్వహణ బాధ్యతలను సోమశిల ప్రాజెక్ట్ ప్రత్యేక కలెక్టర్‌కు అప్పగించారు. అధికారులకు డ్యూటీ పాసులు, ప్రొటోకాల్ అమలు చేయడం తదితర బాధ్యతలను నెల్లూరు ఆర్డీఓకు అప్పగించారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ భవనాల ప్రారంభోత్సవం, హెలిప్యాడ్ నిర్మాణం, ప్రొటోకాలు అమలు బాధ్యతలను వెంకటాచలం తహసీల్దార్‌కు అప్పగించారు.


కొడూరుపాడులో ఏర్పట్లను పరిశీలిస్తున్న జేసీ ఇంతియాజ్

సీఎం పర్యటన వివరాలు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 6వ తేదీన ఉదయం 10.55 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి ఉదయం 11.45 గంటలకు రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో రేణిగుంట నుంచి బయలుదేరి 12.30 గంటలకు వెంకటాచలం మండలం కాకుటూరుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 12.30 నుంచి ఒంటి గంట వరకు కాకుటూరులో విక్రమసింహపురి యునివర్సిటీ భవనాలను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1.15 గంటలకు కాకుటూరు నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 1.30 గంటలకు నెల్లూరు మండలం కొడూరుపాడు చేరుకుంటారు. మధ్యాహ్నం 1.30 నుంచి 2 గంటల వరకు కొడూరుపాడులో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శిస్తారు. అనంతరం సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటారు. వివిద పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జన్మభూమి–మాఊరు కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం 4.45 గంటలకు కొడూరుపాడు నుంచి హెలికాప్టర్‌లో రేణిగుంటకు విమానాశ్రయానికి వెళతారు.

సిరికళ నెక్లెస్ డ్రా విజేత హైందవి

తిరుపతి కల్చరల్: వీవీ మహల్ రోడ్డులోని సిరికళ షాపింగ్ మాల్లో బుధవారం రాత్రి నిర్వహించిన నెక్లెస్ లక్కీడిప్ డ్రాలో తిరుపతికి చెందిన జి.హైందవి విజేతగా నిలిచారు. న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా తిరుపతి, ఒంగోలు, నెల్లూరుకు సంబంధించిన సిరికళ షాపింగ్ మాల్స్‌లో ఆరు వారాలు ఆరు బంగారు నెక్లెస్‌ల బంపర్ ఆఫర్ ప్రకటించారు. ఇందులో భాగంగా తిరుపతి సిరికళ షాపింగ్ మాల్లో చేపట్టిన మూడో లక్కీడిప్ డ్రాకు ముఖ్య అతిథిగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ ఎం.శ్రీదేవి హాజరై విజేతను ఎంపిక చేశారు. తిరుపతికి చెందిన జి.హైందవి విజేతగా నిలిచి బంగారు నెక్లెస్‌ను గెలుచుకున్నారు. మొదటి డ్రాలో విజేతగా నిలిచిన తిరుపతికి చెందిన ఎస్.శ్యామలకు కార్పొరేషన్ అదనపు కమిషనర్ బంగారు నెక్లెస్ అందజేశారు. సిరికళ షాపింగ్ మాల్ మేనేజర్లు శేషు, సుబ్బారావు మాట్లాడుతూ ప్రజలకు అధునాతన వస్త్రాలను పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని సరసమైన ధరకు అందిస్తున్నట్లు తెలిపారు. ఒక చీర ధరకే 3 చీరలు, ఒక్క ప్యాంట్ ధరకే మూడు ప్యాంట్లు, ఒక్క షర్ట్ ధరకే మూడు షర్ట్స్, పిల్లలకు కొత్తడిజైన్లతో కూడిన డ్రెస్‌లు ప్రత్యేక ఆఫర్లతో అందిస్తున్నామని తెలిపారు. రూ.500 వస్త్రాల కొనుగోలుపై కూపన్ అందజేసి తద్వారా లక్కీడిప్ చేపట్టి ఎంపికైన విజేతలకు బంగారు నెక్లెస్‌లు బహుమతిగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.


లక్కీడిప్ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేస్తున్న కార్పొరేషన్ అదనపు కమిషనర్ శ్రీదేవి


మొదటి డ్రా విజేత శ్యామలకు నెక్లెస్ అందజేస్తున్న శ్రీదేవి

జగనన్న అధికారంలోకి వస్తే సమస్యల పరిష్కారం

ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి


వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఏఎస్‌పేట మండలంలోని అబ్బాసాహెబ్‌పేటలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొంతమంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రజాసంకల్ప పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. దీంతో టీడీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యే రోజుల్లో దగ్గర్లోనే ఉన్నాయని, కార్యకర్తలు అధైర్యపడకుండా కలసి కట్టుగా ఉండాలన్నారు. వచ్చే ఎన్నికల్లో నవరత్నాలతో పాటు మరిన్ని పథకాలు మేనిఫెస్టోలో చేరుస్తామని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రజాసంకల్ప పాదయాత్రను నెల్లూరు జిల్లా ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కుడారి హాజరత్తమ్మ, మండల మహిళా కన్వీనర్ బోయళ్ల పద్మజారెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, చిరంజీవి, మనోహర్, గుడిపాడు నాయకులు పిచ్చిరెడ్డి, సీబీవరం నాయకులు హజరత్తయ్య, శ్రీకొలను నాయకులు హజరత్‌రెడ్డి, గుంపర్లపాడు నాయకులు వెంకటేశ్వర్లురెడ్డి, సిరిగిరి వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొన్నారు.

యువతను మోసం చేస్తున్న ప్రభుత్వం

వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేఘనాథ్‌సింగ్


సమావేశంలో మాట్లాడుతున్న మేఘనాథ్‌సింగ్

నెల్లూరు(సెంట్రల్): గత ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా టీడీపీ ప్రభుత్వం మోసం చేస్తోందని వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదరి బెజవాడ మేఘనాథ్‌సింగ్ విమర్శించారు. నగరంలోని వైఎస్సార్ సీపీ రూరల్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు టీడీపీ మేనిఫెస్టోలో యువతకు అనేక రకాలు హామీలు ఇచ్చారన్నారు. ఏ ఒక్కటీ అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. యువతలో చైతన్యం తీసుకొచ్చి, త్వరలో జిల్లాకు రాన్ను తమ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి యువత సమస్యలను తీసుకునే పోయో ఉద్దేశంతో శుక్రవారం ఉదయం ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు టౌన్‌హాల్లో ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు చక్రవర్ధన్‌రెడ్డి, మాదా బాబు, శ్రీకాంత్‌రెడ్డి, గాదం సతీష్‌కుమార్, నాని, కుమార్, బబ్లూ, చిన్నా పాల్గొన్నారు.

విజయవంతంగా తుంటి ఎముక ఆపరేషన్



నెల్లూరు(బారకాసు): నగరంలోని అపోలో ఆస్పత్రిలో 103 ఏళ్ల వృద్ధురాలికి అరుదైన తుంటి ఎముక శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు ఆ ఆస్పత్రి ఆర్థోపెడిక్ సర్జన్ వివేకానందరెడ్డి తెలిపారు. గురువారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సర్జరీ వివరాలను వెలడించారు. తోటపల్లిగూడూరు మండలం సౌత్‌ఆమలూరుకు చెందిన 103 ఏళ్ల వృద్ధురాలు గాలి సుబ్బమ్మకు తుంటి ఎముక విరగగా కుటుంబ సభ్యులు పలు ఆస్పత్రుల్లో చూపించారు. ట్రోకాంటిక్ బోన్‌కు ఆపరేషన్ చేయడం కష్టమని ఎంతో మంది వైద్యులు సాధ్యంకాదని తెలిపారు. గత నెల 19న చివరి ప్రయత్నంగా సుబ్బమ్మను అపోలో ఆస్పత్రికి తీసుకురాగా, ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైద్యులు ఎంతో క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతంగా ముగించారు. ప్రస్తుతం వృద్ధురాలు కోలుకుందని వైద్యులు తెలిపారు. వయస్సు పైబడిన వారికి హిప్ ఆపరేషన్ చేయడం కష్టమైన విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

ప్రజా సంకల్ప యాత్ర



ఆశీర్వచనం



కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

- అల్లాహ్..



ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

- దీవెనలు



జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా



కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా



అన్నతో కరచాలనం చేయాలని..




ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు



ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..



నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..



అధైర్య

నవ వసంతం



అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో
జగనన్నతో చెల్లెమ్మలు



ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు ని



పెద్దూరులో జననేతతో కలిసి నడుస్తున్న ముస్లి





డొద్దు : పెద్దూరులో ఓదార్పు



అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..



ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..



యోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..

చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.

మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవ రిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..

జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతక వచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారం లోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో కొనసాగింది.



• నీవెంటే

ం



• కోలాహలం

పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

దివ్యమైన ఊరట



దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత

Praja Sankalpa Yaatra



హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికున్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపిస్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్‌ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్‌సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..





'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండనిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం

సాక్షి క్లాసిఫైడ్స్



■విశ్వశాంతి NOS కాలేజ్: ఒకే సం॥లో Inter, 10th, Degree, P.G. B.Ed, T.T.C. అడ్మిషన్లుకు B.బుజ్జిబాబు M.Sc, B.Ed. Cell: 81216 06889, 94915 37945. [NA-8596]

DIRECT FINAL YEAR

■ BA, B.Com, B.Sc, BLIS, BBA, MA, M.Com, MBA, MCA, MLIS, DIP, B.Tech, M.Tech, Ph.D, Yearwise & ఒకేసం.లో కూడా పూర్తి చేసుకొనే అవకాశం. 9030030125, 126. [T-2601]

HOME TUTIONS



■నెల్లూరుటౌన్‌లో ప్లాట్లు కలవు. మీరు ప్లాట్లు కొనాలన్నా, అమ్మాలన్నా సంప్రదించండి: 95737 39032, 79810 44453. [N-0900674]

FLAT FOR SALE

■ఆత్మకూరు బస్టాండు దగ్గర గల సాయిబాబా గుడి ఎదురువీధిలో గల అపార్టుమెంటు ఫస్ట్ ఫ్లోరులో 1260 చ॥అ గల ఫ్లాట్స్ కలవు. చ॥అ రూ.2,475/- సెల్: 77804 73748. [NA-8507]

PLOT FOR SALE

■నెల్లూరు రైల్వేస్టేషన్ నుండి 6 కి.మీ దూరంలో మైపాడు బీచ్‌రోడ్డుకు కేవలం 11 మరియు 16 లక్షలకు ఇల్లు నిర్మింస్తున్న మా లే అవుట్‌లో ఓపెన్ ప్లాట్లు మాత్రమే కలవు. 8500303535 [N-0900664]

■నెల్లూరు సిటి పరిధిలో NH-5 దగ్గర పద్మావతి గ్రీన్ సిటి వెనుక భాగములో వెంటనే ఇల్లు కట్టు కొనుటకు అనువైన ప్లా 18 అం॥ 5,49,000లకే ప్లాట్లు కలవు. సెల్: 95734 75039. [N-0900672]

■సంక్రాంతిబంపర్‌ఆఫర్,నగరవనం,స్పోర్ట్స్‌విలేజ్, ఇండస్ట్రీయల్ పార్క్ దగ్గర్లో 16 1/2 అం॥ ప్లాట్ : 1 లక్ష 69 వేలు స్పాట్ రిజిస్ట్రేషన్‌పై 1/4 Kg వెండి ఫ్రీ కొద్ది రోజులు మాత్రమే.సెల్: 88863 04710 [NA-8584]



AYURVEDAM



■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గుళికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

BUSINESS OFFER

■Serious Business Opportunity in the nutritional food & personal care industry, great possibility. For more information : 86868 60772. [N-608227]

■శశిశ్రీ క్యాండిల్స్&అగరబత్తులు,కప్పుసాంబ్రాన్ని తయారి నేర్పించబడును. అచ్చులు, ముడిసరుకులు హోల్‌సేల్ ధరకు అమ్మబడును. తయారు చేసిన వాటిని కొనబడును.9542424959, 7097835856. [T-0890834]

■25 సం॥లు సేవ అనుభవంగల సంస్థ నందు ప్రాంచేజీలను ఆహ్వానించడమైనది. మార్కెటింగ్ లీడర్స్, MLM, మెడికల్ రిప్రజెంటివ్స్ అందరూ అర్హులే. ఫోన్: 90595 70248, 70138 06451 [V-740]

■ మైనపు వత్తులు తయారు చేసి రోజూ అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీమాధా కాండిల్స్. ఫోన్: 75501 73997 / 75501 73998. [V-688774]

■పుట్టగొడుగులపెంపకం ద్వారానెలకుఅధిక ఆదాయం సంపాదించండి. శిక్షణ ఇచ్చి మీరు పెంచిన పుట్టగొడుగులను మీ ఇంటి వద్దకే వచ్చి కొంటాము. ప్రభు మష్రుమ్స్ ప్రొడక్ట్. 9392371493 [G-655]

GOLD FINANCE



■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■బంగారం బ్యాంకులలో, ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టుపెట్టిన బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 7993635688 [G-627]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

బంగారం కొనబడును

■బ్యాంక్, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రా॥ ధర రూ.2900/- వివరాలకు సంప్ర: 939839489, 9700312405. [T-6960]

HEALTH CARE



■తీవ్రమానసిక,శారీరక సమస్యల నివారణ కోసం రిలాక్సేషన్ థెరపి ఉచితంగా పొందండి. ఆసుపత్రి లోని మీ ఆప్తులకు సహాయం కోసం Team Humanityసహకారంఉచితంగాపొందండి.7075920579 [N-861290]

■Dr. I.LN Reddy MD (Neuro, Psy) త్రాగుడు, గుట్కా మాన్పించబడును. నరముల బలహీనత, సెక్స్ బలహీనతలకు ప్రత్యేక చికిత్స. విజయ క్లినిక్, నెల్లూరు. సెల్: 89780 78377. [NA-6717]

■ఫెయిత్ డా॥ రమణి 10th క్లాస్ చదివిన అమ్మాయిలు ఫిజియో అసిస్టెంట్స్‌గా ఆయాలు కావలెను. జీతం: 6000/- శ్రీరాజ రాజేశ్వరి గుడి వెనుక, 8వవీధి,నెల్లూరు-4.సెల్: 92464 65433. [NA-8529]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మల బద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-15093]



■Wanted PRO's (2 Nos) (Male) Front Office Executive (Female) (1,No) Pharmacist (Male) (1, No) Contact: Cell: 93462 39239 [N-0900671]

■Wanted Exp-Faculties to teach M.S.Office & Computer Hardware. Preference for MCA & MBA Faculties. Contact: Cell: 98661 11223 [N-0900668]

■Wanted Experienced Facultes for Tailoring, Beautician, M.S. Office, Java, Hardware, Logistics, Banking Course. Contact: 95153 87424. [N-608237]

■Need House Keeping Supervisors With mum One Year Experience. Contact : 80191 92255. [N-608236]

■ Part/Full time online computer Jobs. Just Typing words. Earn 6000/- to 15500/- P.M. Daily Payments. Cell: 9100358988, Nellore [NA-8574]

■Spicy Box Restaurant: Full Time : 10.00 AM to 10.00 PM, Salary : 7,000/- Per Month. Part time : 5.00 PM to 10.00 PM Salary: 3000/- Per Month. for Dropout & College Going Students. No Experience Required. Age limit Below 25 Years. Ph: 0861-2315333, 72077 89007. [NA-7200]

■Wanted Lady Accountant with Right Attitude with Knowledge of Accounts & Experience. Qualification: B.Com/Any Degree with Knowledge of Computers and Tally Necessary. Salary According to skills & experience. Cont: Dr. Andal Lakshmi Fertility Clinic, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. Ph: 99088 54316, 0861-2328914 [NA-614]

■Wanted Young Enthusiastic Computer Professianals with MCA/B.Tech.M.Sc (co mp) with good technical skills for crea tive work on Youtube etc., Nature of work will be Multitasking of works realated to Com puters & Opportunity to learn rare skills needed for our Hospital. Part time/Full time/ Housewives (Work from Home) can also contact. Only Passionate willing to learn with right attitude & advan cing their career along with earning are preferred. Cont: Dr. Andal Lakshmi Ferti lity clinic, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. Ph: 99088 54316, 0861-2328914 [NA-614]

■ఉద్యోగ అవకాశాలు AP నందు అర్హతః 10th-మాస్టర్‌డిగ్రీ.ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్రః Techno Fin IT Solustion Pvt. Ltd. లక్ష్మీపురం, గుంటూరు. 90303 15618, 90303 15620. [G-676345]

■ఫెయిత్ డా॥ రమణి B.P.T, MIAP 10th వరకు చదివినఅమ్మాయిలు,అబ్బాయిలు,ఆయ ఫిజియో అసిస్టెంట్స్‌గాకావలెను.మధురస్వీట్స్‌ఎదురువీధి, బృందావనం, నెల్లూరు-1, సెల్: 92464 65433. [NA-8579]

■ప్రముఖConsultancyనందుTely Calling & Marketing విభాగంలో పని చేయుటకు డిగ్రీ చదివిన యువతి, యువకులు కావలెను. సంప్ర: 89854 71382. [N-608235]

■సాయికీర్తన ఎంటర్‌ప్రైజెస్, టెక్కేమిట్ట. వాటర్ ఫిల్టర్స్ (మినరల్‌వాటర్ మిషన్స్) రిపైర్ చేయుటకు బాయ్స్ (టెక్నీషియన్స్) & ఆఫీస్ నందు పనిచేయుటకు ఒక లేడి కావలెను. 944027 9929 [N-0900968]

■మా షాపు నందు పనిచేయుటకు జెరాక్ మెషిన్, లేడి ఆపరేటర్ కావలెను. సంప్రదించండి: శ్రీ కృష్ణ జెరాక్స్, విజయమహల్ గేట్, నెల్లూరు. సెల్: 8897808747. [N-0900660]

■నెల్లూరు, మనుబోలు పంటపొలాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు మరియు హౌస్ కీపింగ్ చేయుటకు కావలెను. సంప్ర: 95337 66689, 70329 71555. [N-0900977]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ టెలీకాలర్స్, అకౌంటెంట్, C.R.O, P.R.O సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ డిగ్రీ, జీతం: 6వేలు- 15వేలు. ఫోన్:9492357386 [NA-8573]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీసు నందు పని చేయుటకు ఆయా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్, టెలీకాలర్స్ కావలెను. MGB మాల్ వెనుక, దర్గామిట్ట. సెల్: 98493 79009. [NA-8585]

■పా/పు జాబ్స్: 9 AM to 2 PM, 3 to 9 PM, 6 to 10 PM, మేనేజర్స్, PRO's, రికవరి, టెలీకాలర్స్, కం॥ ఆపరేటర్స్, సూ॥వైజర్స్. జీ:10000+అకామిడేషన్. 8106755096. [NA-8553]

■SBILifeInsuranceకిఅడ్వైజర్స్‌కావలెను.నెలకు రూ.30,000/-సంపాదించండి.ఉద్యోగ,విదేశీయానవకాశం. అ: ఇంటర్/డిగ్రీ, వ: 30 సం॥ పైబడి Stifend Rs. 1000x3 Months. 99898 08871. [NA-8589]

■PSDR రియల్ ఎస్టేట్ ఆఫీసు నందు అనుభవజ్ఞులైన టెలీకాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం: 10 to 25 వేలు. సెల్: 81066 44779. [NA-8595]

■రాఘవ ఆటోఫైనాన్స్ నందు పని చేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: నిప్పోసాయి బాబ గుడి ఎదురు, నిప్పో సెంటర్, నెల్లూరు. సెల్: 76808 80218. [NA-7199]

■జిల్లాలో సూర్య కంపెనీ (Govt.Rgd) ఆఫీస్‌లలో ASM, TL, BM జాబ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. Q: 7th, 10th, ITI, డిప్లొమో (P/F). A: 17 to 25. నోఫీజు, రూంఫ్రీ. 95503 80654, 85230 91002. [R-0980640]

■ తిరుపతిలోని ప్రముఖ మెన్స్ సెలూన్‌లో పనిచేయుటకు హేర్ కటింగ్, బ్యూటీషన్‌పై అనుభవం ఉన్నవారు కావలెను. ✆ 9966608822, 9533333613 [T-881999]

■ప్రముఖ Ltd కంపెనీలో పనిచేయుటకు సూపర్‌వైజర్లు, టీంలీడర్స్, ఇన్‌ఛార్జెస్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + రూం+భోజనం ఫ్రీ. Age : 18 to 35 సం॥. PH: 91005 93970,79976 63565. [V- 6164]

■ పవర్‌ప్లాంట్ నందు పర్మినెంట్‌గా చేయుటకు ITI, డిప్లమా, B.Tech (ALL) Any డిగ్రీ. స్త్రీ/పు. కావలెను. ఫ్రీరూమ్, ఫ్రీ భోజనం. జీతం: 20వేలు. 9502506096. [M-598525]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

■ కంప్యూటర్ టైపింగ్ వర్క్ MS Words లో టైప్ చేయాలి నెలకు అత్యధిక సంపాదన మీ వద్ద కంప్యూటర్ ఉంటే చాలు srsbpokp@gmail.com ఫోన్:7416729856. [H-684456]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టింలీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699302]

■మీ జిల్లాల్లోని ఏరియాల్లో గల కం॥లకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్‌లీడర్స్ ITI ఆల్‌ట్రేడర్స్ కావలెను. జీతం : 12,600/- OTతో 18000/-,బోనస్ 2500/- రూం+భో॥ ఫ్రీ. ఫోన్ : 99639 80829, 99513 57728. [V- 306]

■ నెల్లూరులో ఇండియన్ గ్రూపు ఆఫీసులో ట్రైనీ మేనేజర్స్‌గా జాబ్‌చేయుటకు 10th/ ఇంటర్/డిగ్రీ/ITI / డిప్లమో P/F. అభ్యర్థులు కావలెను. ట్రైనింగ్‌లో నెలకు స్టైఫండ్ + రూంఫ్రీ. ట్రైనింగ్ తరువాత పర్మినెంట్ + మంచిజీతం + ఆపైన. వివరాలకు ✆ 96529 65528 [O-617704]

■గన్నవరం, రేణిగుంట, విశాఖపట్నం, రాజమండ్రి, HYDలో పనిచేయుటకు లోడింగ్ సూ॥వైజర్స్-64, హౌస్‌కీపింగ్ సూ॥వైజర్స్-52, ట్రాలి సూ॥వైజర్స్-48, లోడర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age:18-35, Q: 7th- డిగ్రీ రూం+మీల్స్ ఫ్రీ. 95423 73962, 95423 27384 [G-551]

■Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెని సూ॥వైజర్స్ (34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌చార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18-35, Qul: 7th-డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]

■వెంటనే కావలెను. మీ జిల్లాలో గల HPL కంపెనీ నందు పనిచేయుటకు సూ॥వై, జూ॥అకౌంట్స్, టీం ఇన్‌చార్జ్, టీం లీడర్స్, ITI ఆల్‌ట్రేడర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హెల్పర్స్ కావలెను. 10,000/- వేలు ఆపైన రూం+మీల్స్ ఫ్రీ Q: 5th to Any డిగ్రీ.సంప్రః 99488 50862, 99488 50896 [G-628]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

తెలుగు రాష్ట్రాల వర్సిటీల జట్ల విజయం

మెన్ క్రికెట్ టోర్నీలో సత్తా

విశాఖ స్పోర్ట్స్ : సౌత్‌జోన్ అంతర వర్సిటీల మెన్ క్రికెట్ టోర్నీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన యూనివర్సిటీ జట్లు విజయం సాధించాయి. ఏయూ ఆధ్వర్యంలో ఐదు వేదికల్లో జరుగుతున్న ఈ పోటీల్లో రెండో రోజు పలువురు ఆటగాళ్లు సెంచరీలు నమోదు చేసి మరీ జట్లకు విజయాలను అందించారు. తెలంగాణకు చెందిన పాలమూరు యూనివర్సిటీ పరాజయం పాలై ఇంటి ముఖం పట్టగా శాతవాహన యూనివర్సిటీ జట్టు రెండో రౌండ్‌కు చేరుకుంది. ఎన్టీఆర్ హెల్త్‌వర్సిటీ, స్విమ్స్‌జట్లు పరాజయం పాలవగా... కృష్ణా, నన్నయ్య, విక్రమ్ సింహపురి, నాగార్జున యూనివర్సిటీ జట్లు విజయం సాధించి రెండో రౌండ్‌కు చేరుకున్నాయి.

- విక్రమ్ సింహపురి యూనివర్సిటీ 53 పరుగుల తేడాతో దార్వాడ్ అగ్రికల్చర్ యూనివర్సిటీపై విజయం సాధించింది.
- నాగార్జున యూనివర్సిటీ 167 పరుగుల తేడాతో తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీపై విజయం సాధించింది.

పీడీఎస్‌ఓ జిల్లా సదస్సు నేడు

వెంకటగిరిరూరల్: కార్పొరేట్ కళాశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి శుక్రవారం పట్టణంలోని నాగేశ్వరిఫంక్షన్ హాల్లో పీడీఎస్‌ఓ (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం) జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు ఆ సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.రాఘవులు తెలిపారు. విద్యార్థుల ఆత్మహత్యలకు మూలమెక్కడా?, పరిష్కారం ఏమిటి అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పీడీఎస్‌ఓ రాష్ట్ర కార్యదర్శి బాజీసైదా, ఎన్‌వైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, స్త్రీ విముక్త సంఘటన రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.అజిత తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గురుకుల పాఠశాల తనిఖీ

వాకాడు: వాకాడులోని ఎస్సీ గురుకుల పాఠశాల, కళాశాలను గురువారం జిల్లా కో-ఆర్డినేటర్ హేమలత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె గురుకులంలోని పరిసరాలతోపాటు తరగతి గదులను పరిశీలించారు. అలాగే పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో సిలబస్ ఏ మేరకు పూర్తి చేశారో ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఇటీవల గురుకులంలో చోటు చేసుకున్న పలు వివాదాలపై మరోసారి విచారించి అక్కడ వసతులపై పిల్లలను ఆరా తీశారు.

అద్భుతాల ఆవిష్కరణ

- బారులు తీరిన విద్యార్థులు
- నేటితో ముగియనున్న ప్రదర్శన

నెల్లూరు(టౌన్):

రాష్ట్రస్థాయి 45వ బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంటోంది. నెల్లూరు సుబేదార్‌పేటలోని సెయింట్‌జాన్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాల సైన్సుఫేర్ రెండోరోజు గురువారం సందర్శకులతో కిటకిటలాడింది. ఈ క్రమంలో 184 నమూనాలను ప్రదర్శించారు. ఇందులో భాగంగా సుస్థిరాభివృద్ధికి ఆవిష్కరణలు అనే ప్రధాన అంశానికి అనుగుణంగా 6 ఉప అంశాలు ఆరోగ్యం–స్వస్థత, వనరుల నిర్వహణ–ఆహారభద్రత, వ్యర్థాల నిర్వహణ–జలసంరక్షణ, రవాణా–సమాచార రంగం, డిజిటల్– సాంకేతిక పరిష్కారాలు, గణితానికి సంబంధించిన నమూనాలను విద్యార్థులు తిలకించి, వాటికి సంబంధించిన ఉపయోగాలు, సూత్రాలను తెలుసుకున్నారు. అలాగే సైన్స్‌ఫేర్‌లో ఏర్పాటు చేసిన నమూనాలను 12 మందితో కూడిన న్యాయ నిర్ణేతలు ఉప అంశాల వారీగా పరిశీలించారు. డీఈఓ శామ్యూల్‌తో పాటు జిల్లా సైన్స్ అధికారిణి రాధా రాణి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కాగా ఈ సైన్స్‌ఫేర్ శుక్రవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసిన నమూనాలను ఈనెల 7న హైదరబాదులో జరిగే జాతీయ సైన్సుఫేర్‌కు పంపనున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త కంభంపాటి

బారులు తీరిన విద్యార్థులు

సైన్స్‌ఫేర్‌ను తిలకించేందుకు గురువారం విద్యార్థులు బారులు తీరారు. నెల్లూరు నగరంలోని పలు ప్రభుత్వ, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో పాటు జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు సైన్సుఫేర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా వారు నమూనాలను తిలకించి సైన్స్ పట్ల అవగాహన పెంచుకున్నారు. కాగా ఇలాంటి సైన్స్‌ఫేర్లను మరిన్ని నిర్వహించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

సైన్స్‌పై అవగాహన

కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త, భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ డైరక్టర్ (ల్యాబ్)కంభంపాటి సుబ్బరాయవరప్రసాద్, శాస్త్రవేత్త జగదీష్ పాల్గొని విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందుబాటులో ఉన్న వస్తువులతో సొంత మేధస్సుతో చేసే ప్రయోగాలే గొప్పవని పేర్కొన్నారు. భారతదేశం నేడు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రస్తుతం మన సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన వస్తువులను ఇతర దేశాలకు సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. అలోవీరా, నాగజెముడు లాంటి మొక్కల వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. అనంతరం శాస్త్ర సాంకేతిక రంగం – మానువునిపై ప్రభావం అనే అంశం మీద విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.


తన ప్రదర్శన గురించి వివరిస్తున్న విద్యార్థిని

సైన్స్‌ఫేర్‌తో ఎంతో ఉపయోగం



సైన్స్‌ఫేర్‌తో విద్యార్థులకు ఎంతో ఉపయోగం ఉంటుంది. శాస్త్రీయత పట్ల అవగాహన పెంచుకుని రానున్న సైన్సుఫేర్‌లో పాల్గొనేందుకు విద్యార్థులు ఉత్సాహం కనబరుస్తారు. సైన్సుఫేర్‌లో శాస్త్రీయ సూత్రంపై ఆధారపడిన నమూనాలు, సమాజానికి ఉపయుక్తంగా తక్కువ ఖర్చుతో కూడిన నాణ్యత, ప్రమాణాలతో కూడి నమూనాలను విద్యార్థులు ప్రదర్శిస్తున్నారు. *– వి.రాధారాణి, జిల్లా సైన్స్ అధికారిణి*



ప్రదర్శనలను తిలకిస్తున్న విద్యార్థులు



సైన్స్‌ఫేర్‌ను తిలకించేందుకు బారులు తీరిన విద్యార్థులు

ఆకట్టుకున్న చిన్నారుల ప్రయోగాలు

నెల్లూరు(టౌన్): సైన్స్‌ఫేర్‌లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన నమూనాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో గురువారం ప్రదర్శనను తిలకించేందుకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పలు ప్రయోగాల గురించి ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులనడిగి తెలుసుకున్నారు.

పర్యావరణంపై చైతన్యం



వార్త పత్రికల్లో వచ్చిన పర్యావరణానికి సంబంధించిన వార్తలను సేకరించి విద్యార్థుల్లో చైతన్యం కలిగించడం. నేరుగా విద్యార్థులకు క్లిప్పింగ్స్ అందజేయడం వల్ల వారు త్వరగా అవగాహన చేసుకుంటారు. అలాగే పర్యావరణానికి సంబంధించిన అన్ని రకాల వార్తలను ఒకే గదిలో ప్రదర్శించి, వాటి గురించి విద్యార్థులతో చర్చించడం. దీంతో పిల్లలు శీర్షికలు, ఫొటోగ్రఫీలను చూస్తూ పర్యావరణాన్ని సులభంగా అర్థం చేసుకుంటారు.

– జి.సుధాకర్, ఎంపీయూపీ స్కూల్, 70 కొత్తపల్లి, యాదమర్రి మండలం, చిత్తూరు

తపాల బిళ్లలు, కరెన్సీలను తెలియజేయడం



తపాల బిళ్లలు, నాణేలు, కరెన్సీలు సేకరించి విద్యార్థుల్లో అవగాహన కలిగించడం. 76 దేశాలకు చెందిన 4 వేల స్టాంపులు, 60 దేశాల కు చెందిన 400 ర కాల కాయిన్స్, 46 దేశాలకు చెందిన 105 నా ణే ల ప్రదర్శన. దీనివల్ల విద్యార్థులకు వివిధ దేశాల తపాల బిళ్లలు, నాణేలు, కరెన్సీ పట్ల అవగాహన కలుగుతుంది.

– బి.వెంకటేశ్వరరావు, జెడ్పీ హైస్కూల్, రామన్నగూడెం, ద్వారకాతిరుమల మండలం, పశ్చిమ గోదావరి

తక్కువ ఖర్చుతో మాగ్నటిక్, స్టిక్కింగ్ బోర్డులు



తక్కువ ఖర్చుతో మాగ్నటిక్, స్టిక్కింగ్, జియో బోర్డులు, మ్యాజిక్ స్లేట్‌ను తయారు చేయవచ్చు. జాతీయ నాయకులు పేర్లు, సరాలు, అక్షరాలు సులభంగా నేర్పించవచ్చు. బొమ్మలు, కూడికలు, తీసివేతలపై సులభమైన పద్ధతిలో నైపుణ్యం కలిగించవచ్చు. – కె.నాగరాజు, ఎంపీయూపీ స్కూల్, విన్నమాల, నాయుడుపేట మండలం

తక్కువ ఖర్చుతో మినీ ప్రయోగశాల



పాఠశాలల్లో తక్కువ ఖర్చుతో మినీ ప్రయోగశాలను ఏర్పాటు చేయవచ్చు. పాఠ్యాంశానికి సంబంధించిన రసాయనాలు, పరికరాలను చి న్న చిన్న పెట్టెల్లో అమర్చి విద్యార్థులకు బోధించవచ్చు. లవణాలు, ఆమ్లక్షారాలు, ఆమ్లక్షార సూచికలు, గాజు పరికరాలు, పాలీల్యాబ్ పరికరాలు, స్ట్రిప్స్, కిచెన్ కెమిస్ట్రీ, ఫన్నీ కెమిస్ట్రీ లాంటి వాటిని బాక్సుల్లో అమర్చవచ్చు. వీటన్నింటిని కేవలం రూ.3 వేల లోపు వ్యయంతోనే ఏర్పాటు చేసుకోవచ్చు. *– ఎ.వి.సుధాకర్, డీఎన్నార్ జెడ్పీ హైస్కూల్, పొదలకూరు, నెల్లూరు*

వలస కూలీల ప్రత్యేక కాలనీ ఏర్పాటుకు కృషి

- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
- శ్రీకాకుళం వలస కూలీలతో సహపంక్తి భోజనం



శ్రీకాకుళం కూలీలతో సహపంక్తి భోజనం చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు(సెంట్రల్): శ్రీకాకుళం వలస కూలీలకు ప్రత్యేక కాలనీ ఏర్పాటుకు కృషి చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాబాటలో భాగంగా 97వ రోజైన గురువారం ఆయన 37వ డివిజన్ క్రాంతినగర్, రామ్‌నగర్, వేమాల శెట్టి బావి ప్రాంతాల్లో పర్యటించారు. బుధవారం రాత్రి 28వ డివిజన్‌కు చెందిన భీమినేని మురారి ఇంట్లో బస చేసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి ఉదయం ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. రాత్రి వేమాలశెట్టి బావి సంఘం ప్రాంతంలో నివాసం ఉంటున్న శ్రీకాకుళం వలస కూలీలు 500 మందితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జీవనోపాధి కోసం వలస వచ్చామని, సొంతిళ్లు లేక చిన్నపాటి అద్దె ఇళ్లలో దుర్భర జీవనం సాగిస్తున్నామని కూలీలు ఎమ్మెల్యే ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాకుళం వలస కూలీలు నిత్యం కూలీకి వెళ్లితే పూట గడుస్తుందన్నారు. అద్దెలు చెల్లించలేక చిన్నపాటి ఇళ్లలో దుర్భర జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వలస కూలీలకు ప్రత్యేక కాలనీ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానన్నారు. నాయకులు బొబ్బల శ్రీనివాసయాదవ్, పరంధామిరెడ్డి, లక్ష్మణ్‌రావు, ఆనంద్, షాబు, మీరాభాయి, రాజేష్, అనీల్, ప్రవీణ్, గణేష్, సిసింద్రీ, ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, బలరామ్, ధర్మారావు పాల్గొన్నారు.

రేపు

పౌరాణిక పద్యనాటక ప్రదర్శనలు



నెల్లూరు(బృందావనం): నగరంలోని పురమందిరంలో శనివారం సాయంత్రం 5 గంటల నుంచి పౌరాణిక పద్య నాటక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గాలి కిరణ్‌కుమార్ తెలిపారు. పొగతోటలోని చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌లో గురువారం సాయంత్రం పద్యనాటక ప్రదర్శనల ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గయోపాఖ్యానం(యుద్ధసీను), సత్యహరిశ్చంద్ర(వారణాశి ఘట్టం, కాటిసీను), బాలనాగమ్మ (ఉద్యానవనం సీను), భక్తచింతామణి (కనువిప్పు సీను) ప్రదర్శించనున్నట్లుగా తెలిపారు. ఉచిత ప్రవేశాన్ని కల్పిస్తున్నామని, కళాభిమానులు హాజరై కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఈ సమావేశంలో చెన్నై ఇన్ఫర్మేషన్ సెంటర్ అధినేత ఎస్వీ రమేష్‌బాబు, కల్లూరు సుధాకర్, పిన్ను గంగాధర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మురళీమోహన్‌రాజు పాల్గొన్నారు.

వీ2 కే రన్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఓవెల్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ట్వైలైట్ ఫెస్ట్‌లో భాగంగా ఈ నెల 6న వీ2కే రన్ ఫర్ ఇండియా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ స్కూల్ కరస్పాండెంట్ వేణు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుంచి స్వర్ణాలచెరువు వరకు సాగే పరుగును డీఎస్డీఓ రమణయ్య ప్రారంభిస్తారని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవం

నెల్లూరు(బృందావనం): వేదాయపాళెంలోని త్యాగరాజస్వామి మందిరంలో శనివారం ఆరాధన మహోత్సవం నిర్వహించనున్నట్లు త్యాగరాజ సేవా సమితి నిర్వాహకుడు ఎనమండ్ర నాగదేవి ప్రసాద్ గురువారం తెలిపారు. ఉదయం 7గంటలకు త్యాగరాజస్వామికి అభిషేకం, 8గంటలకు భిక్షాటన, నగర సంకీర్తన, 10గంటలకు పంచరత్నకీర్తనల గానం, 11గంటలకు త్యాగరాజస్వామి ఆరాధన, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించనున్నట్లు వివరించారు.

సాక్షి సినిమా

ది సినిమా
స్క్రీన్1: జుమాంజి(తెలుగు)12.00, 3.25,10.00
ఇన్సిడియోస్: దిలాస్ట్‌కీ(ఇంగ్లిష్) 6.50
స్క్రీన్2: ఒక్క క్షణం 12.00,03.20,10.05, పిట్స్ పర్ఫెక్ట్ 6.40
స్క్రీన్3: హలో 12.10,03.10,06.40, టైగర్ జిందాహై 10.15
స్క్రీన్4: అమేజాన్ అడ్వెంచర్స్ 12.00,3.25,టైగర్ జిందాహై 06.45, ఇన్సిడియోస్: దిలాస్ట్‌కీ 10.15
స్క్రీన్5: ఎంసీఏ 12.05,03.35, 06.45,10.05

ఎస్2
స్క్రీన్1: జుమాంజీ(తెలుగు)12.25,03.35, జుమాంజీ (ఇంగ్లిష్) 07.10,ఇన్సిడియోస్:దిలాస్ట్‌కీ(తెలుగు)10.10
స్క్రీన్2: ఎంసీఏ 11.55,03.10,06.45,10.15
స్క్రీన్3: హలో 11.50,03.00, 06.35,09.50

సిరి
స్క్రీన్1: 2 కంట్రీస్ 11.55,03.10,06.55,10.10
స్క్రీన్2: ఎంసీఏ 12.00,03.00,07.00,10.00
నర్తకి: ప్రాజెక్ట్ జెడ్ 11.45,03.00,06.55,10.00
అర్చన : ఒక్క క్షణం 11.50,03.15,06.50,10.10
లీలామహల్:ఇన్సిడియోస్:దిలాస్ట్‌కీ(తెలుగు) 12.00.03.10,06.55,10.10

దివ్యాంగజన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్

నెల్లూరు రూరల్: దివ్యాంగజన్ సేవలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ కోరారు. పాతజూబ్లీ ఆస్పత్రి ఆవరణలోని దివ్యాంగజన్ రెండో వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్‌యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ప్రాంతీయ సంయుక్త కార్యాలయం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. కేంద్రం సేవలను దివ్యాంగులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ అబ్రహం, వైద్యసేవల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్బారావు, గురుకుల పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్ హేమలత, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడీ నాగరాజకుమారి , కేంద్రం ఇన్‌చార్జి రాంశంకర్ పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి



నెల్లూరు(వేదాయపాళెం): హరనాథపురంలోని ఎస్‌ఎస్‌ఎస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో లూయిస్ బ్రెయిలీ జయంతిని గురువారం నిర్వహించారు. అంధుల లిపిని కనుకొన్న లూయీ బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విశ్రాంత ఏఎస్పీ నాగేశ్వరావు స్వచ్ఛంద సంస్థల జిల్లా అధ్యక్షుడు ఈవీఎస్ నాయుడు పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు కే మురళీమోహన్‌రాజు, న్యాయవాది నన్నేసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై చర్యలకు డిమాండ్



డిప్యూటీ డీఈఓ షాలెహ్మద్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

నెల్లూరు (టౌన్): కోచింగ్ సెంటర్లలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నగర కార్యదర్శి భరత్‌బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు డిప్యూటీ డీఈఓ షాలెహ్మద్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద పిల్లలకు పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయులు ప్రభుత్వం డీఎస్సీ ప్రకటించగానే దీర్ఘకాలిక సెలవులు పెట్టి ప్రైవేటు కోచింగ్ సెంటర్లలో పనిచేస్తున్నారని ఆరోపించారు. ఊటుకూరు జెడ్పీ హైస్కూల్‌లో పనిచేస్తున్న దంపూరు శ్రీనివాసులు సెలవుపెట్టి నగరంలోని దీప్తి కోచింగ్ సెంటరులో పనిచేస్తున్నారని తెలిపారు. వేలకు వేలు జీతాలు తీసుకుంటూ దుమ్మాకొట్టి కోచింగ్ చెబుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు భాస్కర్, సతీష్, హర్ష, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

నెల్లూరు(బారకాసు): 19వ డివిజన్‌లోని సమస్యలను పరిష్కరించాలని ఆ డివిజన్ బీజేపీ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు 19వ డివిజన్‌లో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో టీడీపీ నేత తాళ్లపాక అనూరాధకు వినతి పత్రం అందజేశారు. బీజేపీ నగర కార్యదర్శి చిలకపాటి శ్రీనివాసులు, నేతలు సుబ్బారావు, శివ, శ్రీనివాసులు, రామకృష్ణ, పవన్‌కుమార్, నాగేంద్ర, వెంకటేష్, చలపతి పాల్గొన్నారు.

ఓడీఎఫ్‌పై అవగాహన ర్యాలీ



నెల్లూరు (టౌన్): జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో భాగంగా నగరంలోని కేఏసీ కళాశాల విద్యార్థులు ఓడీఎఫ్‌పై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్టోన్‌హౌస్‌పేట తడికల బజారు నుంచి ఆత్మకూరు బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆర్జేడీ వై పరంధామయ్య, డీవీఈఓ బీమా వెంకయ్య, ఆర్ఐఓ ఎన్ బాబూజాకబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

రామానుజన్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ

నెల్లూరు (టౌన్): రామచంద్రాపురం రామనుజన్ మేథమేటిక్స్ అకాడమీ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ రెండో లెవల్‌లో జిల్లా స్థాయిలో కేకేఆర్ గౌతమ్ పాఠశాల విద్యార్థులు మొదటి రెండు ర్యాంకులు సాధించినట్లు క్యాంపస్ ఇన్‌చార్జి రమేష్‌బాబు తెలిపారు. మాగుంటలేవుట్‌లోని కేకేఆర్ గౌతమ్ స్కూల్‌లో గురువారం ప్రతిభకనబర్చిన విద్యార్థులను ఆయన అభినందించారు. స్కూల్ ప్రిన్సిపల్ లావణ్య, టాలెంట్ టెస్ట్ నిర్వాహకుడు మురళి పాల్గొన్నారు.



ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నెల్లూరు రూరల్: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కొండాయపాళెం 18వ డివిజన్‌లో కార్పొరేటర్ దారా సరోజనమ్మ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నగరంలో రూ.1100కోట్లతో అంతర్గత భూగర్భ డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రూ.300కోట్లతో రోడ్లు, మౌలిక వసతులు కల్పించనున్నట్లు చెప్పారు. విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పాల్గొన్నారు.

సాక్షి
శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు |
శుక్రవారం | జనవరి | 5 | 2018
Portal Updates:
www.sakshieducation.com
➔ Osmania University Common Entrance Test -OUCET 2018
➔ PG Diploma Programs 2018 at Film & Television Institute of India
➔ Current Affairs 2017 (TM & EM) PDFs Available up to November
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to V

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio m_1: m_2 are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $=\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = m_1: m_2
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB\Rightarrow\frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore(5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\left(\frac{\frac{x}{2}+x+1}{2}\right)=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$



⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\left(\frac{\frac{y+1}{2}+y-3}{2}\right)=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$$

⇒ p = 15 – 8 = 7 ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$$

$$=\frac{1}{2}\left|0(0-2)+3(2-0)+0(0-0)\right|$$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is:

$$=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC $\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$$

$$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$$

$$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$$

∴Other end point of daimeter is (–2, –5)

‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్, బయోసైన్స్, జెడ్పీహెచ్ఎస్.

డీఎస్సీ బయాలజీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్ 4) ఆర్థ్రోపొడ

2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ 3) అనెలిడ 4) పొరిఫెర

3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
1) గుండ్రటి పురుగులు 2) బద్దె పురుగులు 3) వానపాములు 4) కీటకాలు

4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
1) హెకెల్ 2) విట్టేకర్ 3) కోప్‌లాండ్ 4) లిన్నియస్

5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా 3) ఫంజై 4) మొనీరా

6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
1) ఫంజై 2) మొనీరా 3) ప్రొటిస్టా 4) ప్లాంటే

7. ‘ద్వినామీకరణం’లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
1) ప్రజాతి 2) జాతి 3) ఉపజాతి 4) కుటుంబం

8. ‘జాతి’ అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
1) లిన్నియస్ 2) హెకెల్ 3) జాన్‌రే 4) హుకర్

9. పరాశరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
1) ఆయుర్వేద గుణం 2) పుష్ప లక్షణం 3) ఆవాసం 4) ఏదీకాదు

10. వర్గీకరణ అంతస్తుల్లో పెద్దది ఏది?
1) రాజ్యం 2) వర్గం 3) కుటుంబం 4) రంగం

11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
1) ప్రొటిస్టా 2) ఫంజై 3) మొనీరా 4) ప్లాంటే

12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) మెటాఫైటా 4) మెటాజోవా

13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
1) మొనీరా 2) ప్రొటిస్టా 3) ఫంజై 4) ఎనిమేలియా

14. ఫంజై రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) అన్నీ బహుకణ జీవులు
2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
4) పైవన్నీ సరైనవే

15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ 3) అనెలిడ 4) పొరిఫెరా

16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
1) ఇఖైనోడర్మట 2) మొలస్కా 3) అనెలిడ 4) ఆర్థ్రోపొడ

17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట

18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
1) అనెలిడ 2) ఇఖైనోడర్మట 3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ

19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి 3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి

20. ‘ద్వినామీకరణం’ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
1) 1856 2) 1758 3) 1859 4) 1885

21. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
1) లూయిస్ పాశ్చర్
2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
3) ఆచార్య మహేశ్వరి
4) టి.ఎస్. వెంకట్రామన్

22. ‘ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్’ అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
1) నాగ్‌పూర్ 2) పుణె 3) లక్నో 4) కటక్

23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్ 3) విలియమ్ హార్వే 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
1) జంతు భౌగోళిక శాస్త్రం 2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం 3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ

25. ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ’ అని ఎవరిని పేర్కొంటారు?
1) వెంకట్రామన్ 2) స్వామినాథన్ 3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ

26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
1) ధనుర్వాతం 2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు 4) టైఫాయిడ్

27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) బాక్టీరియల్ 2) వైరల్ 3) 1, 2 4) ఫంగల్

28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
ఎ) మలేరియా బి) బోదకాలు సి) డెంగ్యూ డి) మెదడువాపు
1) ఎ, బి 2) ఎ, సి, డి 3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
1) అతి శీతల 2) అతి ఉష్ణ 3) సాధారణ 4) 1, 2

30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
1) కలరా బాక్టీరియా 2) క్షయ బాక్టీరియా 3) అల్సర్ బాక్టీరియా 4) ప్లేగు బాక్టీరియా

31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
1) విల్కిన్సన్, మేయర్ 2) ఫ్లోరి, చైన్ 3) హార్వే, ఫలాడే 4) మాల్పిజీ, హార్వే

32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం 2) శరీర ధర్మ శాస్త్రం 3) అణుజీవ శాస్త్రం 4) జీవరసాయన శాస్త్రం

33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
4) IARI, IISR

34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
ఎ) NIN(National Institute of Nutrition)
బి) NIO(National Institute of Oceanography)
సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
డి) NIV(National Institute of Virology)
1) ఎ, డి 2) బి, సి 3) బి, డి 4) ఎ, సి

35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
1) కుటుంబం 2) ప్రజాతి 3) జాతి 4) తరగతి

36. కింది వాటిలో ‘జాతి’కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
2) గతిశీలమైంది 3) స్థిరమైంది
4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం

37. జతపరచండి.
శాస్త్రవేత్త
a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
c) ఎల్లాప్రగడ సుబ్బారావు
d) జోనస్ సాల్క్
ఆవిష్కరణ
i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
iii) పోలియో వ్యాక్సిన్
iv) మశూచి వ్యాక్సిన్
1) a-ii, b-iii, c-iv, d-i
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

38. కేంద్రకాన్ని ‘సైటో బ్లాస్ట్’ అంటారని ఊహించిన వారెవరు?
1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్ 3) గాల్జీ 4) అరిస్టాటిల్

39. ‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?
1) నెహేమియా గ్రూ 2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్ 4) స్టీఫెన్ హేల్స్

40. జతపరచండి.
శాస్త్రవేత్త
a) సర్ రోనాల్డ్ రాస్
b) వాట్సన్, క్రిక్
c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
d) హరగోవింద్ ఖొరానా
నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
i) 1902 ii) 1968
iii) 1945 iv) 1962
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

41. జతపరచండి.
శాస్త్రవేత్త
a) డార్విన్
b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
d) రుడాల్ఫ్ విర్చోవ్
గ్రంథం
i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-ii, c-i, d-iv

42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
1) కేన్సర్ 2) టైఫాయిడ్ 3) పోలియో 4) డెంగ్యూ

43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
1) ఇంధనాలు 2) ఎముకలు 3) పాదముద్రలు 4) శిలాజాలు

44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
1) పంచానన్ మహేశ్వరి
2) టి.ఎస్. వెంకట్రామన్
3) బీర్బల్ సహానీ
4) ఎం.ఎస్. స్వామినాథన్

45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
1) రుడాల్ఫ్ విర్చోవ్
2) థియొడర్ ష్వాన్
3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్

46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HCl లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) ప్లాంటే 4) ఫంజై

47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
1) మమ్మేలియా 2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా 4) నెమటోడ

48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
1) సర్ రోనాల్డ్ రాస్
2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

49. ‘మున్‌జెల్లి’ ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
1) పొరిఫెర 2) టినోఫొర 3) ఇఖైనోడర్మట 4) నెమటోడ

50. ‘స్లైమ్‌మోల్డ్స్’ ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా 3) ఫంజై 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3



నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2o)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలపండి రంగులు వేయండి






ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.






→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?



ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.

సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

హోరాహోరీగా టెన్నిస్ పోటీలు

కావలి: పట్టణంలో జరుగుతున్న డీఆర్ స్మారక టెన్నిస్ జాతీయ అండర్ – 16 టోర్నీలో గురువారం లీగ్ దశ ముగిసింది. సింగిల్స్‌లో సెమీఫైనల్స్‌కు పలువురు చేరుకున్నారు. బాలికల విభాగంలో సింగిల్స్ సెమీ ఫైనల్స్ పోటీలు ఉదయం 9 గంటలకు, బాలుర విభాగంలో ఉదయం 10 గంటలకు జరగనున్నాయి. డబుల్స్ ఫైనల్స్ బాలికల విభాగ పోటీలు మధ్యాహ్నం 1.30కు, బాలుర విభాగంలో 2.30 గంటలకు జరగనున్నాయి.





సెమీఫైనల్స్ చేరుకున్న విజేతల వివరాలు..

పావని పాశక్ (తెలంగాణ) సంజన సిరిమల్లె (తెలంగాణ)పై 6 – 4, 6 – 2 స్కోర్‌తో విజయం సాధించారు. లక్ష్మీ సాహితిరెడ్డి(ఆంధ్రప్రదేశ్) జ్ఞానిత ఆశప్ప (ఆంధ్రప్రదేశ్)పై 6 – 1, 6 – 4 స్కోర్‌తో గెలుపొందారు. స్మృతి భాసిన్ (తెలంగాణ) కిరణ్‌రాణి (తమిళనాడు)పై 6 – 3, 6 – 2 స్కోర్‌తో గెలిచారు. సంస్కృతి దామెర (తెలంగాణ) సృజన రాయల(తెలంగాణ)పై 6 – 3, 6 – 3 స్కోర్‌తో విజయం సాధించారు.

బాలుర విభాగంలో..

భూపతి శక్తివేల్ (తమిళనాడు) శశిధర్ కోట(తెలంగాణ)పై 6 – 0, 6 – 0 స్కోర్‌తో విజయం సాధించారు. అమన్ దాహియా (హరియాణా) ఆదిత్య కుమరేశన్ (తమిళనాడు)పై 6 – 0, 6 – 0 స్కోర్‌తో విజయం సాధించారు. మోహిత్ భండిద్యా(గుజరాత్) సన్మయ్ రాహుల్ గాంధీ(మహారాష్ట్ర)పై 6 – 3, 6 – 2 స్కోర్‌తో విజయం సాధించారు. ఆర్ణవ్ పతాంజి (కర్ణాటక) అనిరుధ్ కుమార్(తమిళనాడు)పై 6 – 4, 5 – 7, 6 – 3 స్కోర్‌తో గెలుపొందారు.

డబుల్స్ బాలికల విభాగంలో..

సంస్కృతి దామెర, స్మృతి భాసిన్ (తెలంగాణ) జట్టు కుందనశ్రీ బండారు, అదితి వెంకటకృష్ణన్(తమిళనాడు) జట్టుపై 6 – 3, 6 – 3 స్కోర్‌తో విజయం సాధించారు. లక్ష్మీ సాహితిరెడ్డి, జ్ఞానిత ఆశప్ప(ఆంధ్రప్రదేశ్) జట్టు చంద్రకళ టెంటు, సంజన సిరిమల్ల(తెలంగాణ) జట్టుపై 4 – 6, 6 – 4, 10 – 2 స్కోర్‌తో విజయం సాధించారు.

నేడు ఫైనల్స్

బాలుర విభాగంలో..

భూపతి శక్తివేల్, అనిరుధ్‌కుమార్(తమిళనాడు) జట్టు అర్జున్ రత్నం, ఆదిత్య కుమరేశన్(తమిళనాడు) జట్టుపై 6 – 4, 7 – 6, స్కోర్‌తో విజయం సాధించారు. ఆర్ణవ్ పతాంజి(కర్ణాటక), హితేష్ (తమిళనాడు) జట్టు మహ్మద్ ఫిరోజ్ నస్రమ్, సన్మయ్ రాహుల్ గాంధీ(మహారాష్ట్ర) జట్టుపై 5 – 7, 6 – 1, 10 – 1 స్కోర్‌తో విజయం సాధించారు.

క్రమబద్ధీకరించకపోతే తాడోపేడో



మాట్లాడుతున్న చైర్మన్ కాశీమధుబాబు

నెల్లూరు (బృందావనం): విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వం క్రమబద్ధీకరించకపోతే తాడోపేడో తేల్చుకుంటామని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ కాశీమధుబాబు పేర్కొన్నారు. నగరంలోని పురమందిరంలో ఐక్యవేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం జరిగిన జిల్లా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఆత్మీయ సదస్సులో ఆయన మాట్లాడారు. ఎంతో కాలంగా రాష్ట్రంలో ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కమ్‌లో 78 కేటగిరీల్లో సుమారు 23,500 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, అయితే వీరి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరుతూ, ప్రభుత్వ మెడలు వంచేందుకు ఈ నెల 27 నుంచి సమ్మెబాట పట్టనున్నామని ప్రకటించారు. తామేమీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముష్టి అడగటంలేదన్నారు. సమాన పనికి సమాన వేతనమివ్వాలని 1970లో చట్టాన్ని రూపొందించారని, దీన్ని అమలుచేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి ఏడాది గడిచినా ఉత్తర్వులు అమలుకు నోచుకోకపోవడం దారుణమన్నారు. తెలంగాణలో 21 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను టీఆర్ఎస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించిన అంశాన్ని ప్రస్తావించారు. ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకాశి, రాష్ట్ర కో కన్వీనర్ హారతి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు దుగ్గిరాల సూరిబాబు, డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శేషారెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ ఓసీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య, ఐక్యవేదిక జిల్లా చైర్మన్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి కృష్ణసింగ్, కన్వీనర్ చందు, తదితరులు పాల్గొన్నారు.

చెంగాళమ్మ ఆలయ హుండీ రాబడి రూ.22.04 లక్షలు



సూళ్లూరుపేట: పట్టణంలోని చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానంలో గడిచిన మూడు నెలలకు రూ.22,04,470 హుండీ రాబడి వచ్చిందని పాలకమండలి చైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఈఓ ఆళ్ల శ్రీనివాసులురెడ్డి తెలిపారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు సమక్షంలో హుండీలను లెక్కించారు. ఆలయ పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బందితో పాటు నారాయణ స్కూల్ విద్యార్థులు లెక్కించారు. నూతన సంవత్సరం రోజున రూ.2.02 లక్షల రాబడి వచ్చిందని చైర్మన్ తెలిపారు. శ్రీఘ్ర దర్శనం టికెట్ల ద్వారా రూ.1.75 లక్షలు, ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.27 వేలు వచ్చాయన్నారు.

యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు



మాట్లాడుతున్న జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి

అధికారి పేరు	కార్యాలయం	ఫోన్ నంబర్
శ్రావణి	ఎస్సీ కార్పొరేషన్	80740 19535
శిల్పా	ఎస్సీ కార్పొరేషన్	90000 97330
సౌజన్య	కాపు కార్పొరేషన్	85558 56155
ఆదినారాయణ	కాపు కార్పొరేషన్	94402 03000
సరస్వతి	బీసీ కార్పొరేషన్	99498 81280
కిషోర్‌బాబు	ఐటీడీఏ	70366 70251
శాంతిస్వరూప్	ఐటీడీఏ	98488 32817

నెల్లూరు(పొగతోట): ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, తదితర కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేసిన రుణాల యూనిట్లను గ్రౌండింగ్ చేసేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జేసీ – 2 వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. యూనిట్ల మంజూరుకు సంబంధించి కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్‌ను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2015 – 16, 2016 – 17, 2017 – 18 సంవత్సరాలకు సంబంధించి వివిధ కార్పొరేషన్ల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసి రుణాల యూనిట్లను మంజూరు చేశారని వివరించారు. అయితే గ్రౌండింగ్ కాకుండా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. యూనిట్లను పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ చేసేందుకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. డీఆర్‌డీఏ వెంకటసుబ్బయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ల్యాబ్‌లోనే సైన్స్ పాఠాలు బోధించాలి



నెల్లూరు (టౌన్): ఉపాధ్యాయులు ల్యాబ్‌లలోనే సైన్స్ పాఠ్యాంశాలను బోధించాలని డీఈఓ శామ్యూల్ తెలిపారు. సుబేదారుపేటలోని సెయింట్ జాన్స్ హైస్కూల్లో గురువారం విలేకరులతో మాట్లాడారు. విద్యార్థుల్లో ఆలోచన దృక్పథాన్ని పెంపొందించాలన్నారు. ప్రయోగాలతో విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తి పెరుగుతుందని చెప్పారు. ప్రకృతి వనరులను వినియోగించుకొని బోధన చేపట్టాలని కోరారు. పదో తరగతిలో మార్కుల శాతాన్ని పెంచేందుకు సంకల్పం పేరుతో 35 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. రోజూ సబ్జెక్టుకు సంబంధించి 20 మార్కులతో ప్రశ్నపత్రం ఉంటుందని, అరగంట ముందు మాత్రమే వాట్సాప్‌లో హెడ్‌మాస్టర్‌కు ప్రశ్నపత్రాన్ని పంపిస్తామని తెలిపారు.

ఫుట్‌బాల్ సీనియర్ స్టేట్ చాంప్ నెల్లూరు

మైలవరం : స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) క్రీడా శిక్షణ కేంద్రంలో జరిగిన మూడో ఏపీ అంతర్‌జిల్లాల సీనియర్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌ను నెల్లూరు జిల్లా జట్టు కైవసం చేసుకుంది. ఫైనల్స్‌లో ఆతిథ్య కృష్ణా జట్టుపై 1 – 3 గోల్స్ తేడాతో నెల్లూరు జట్టు ఘన విజయం సాధించింది. మైలవరం డీఎస్ఏ క్రీడా శిక్షణ కేంద్రంలో మూడు రోజుల పాటు జరిగిన ఫుట్‌బాల్ పోటీలు గురువారంతో ముగిశాయి. రాష్ట్ర విభజనానంతరం తొలిసారిగా జిల్లాలో పూర్తి గ్రామీణ వాతావరణంలో రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలు జరిగాయి.

రాష్ట్రంలోని 10 జిల్లాల నుంచి జట్లు పాల్గొన్నగా, లీగ్ కమ్ నాకౌట్‌లో పద్ధతిలో జరిగిన పోటీల్లో కృష్ణా, నెల్లూరు జట్లు ఫైనల్స్‌లో తలపడ్డాయి. తొలి అర్ధభాగంలో నెల్లూరు ఒక్క గోల్‌తో ఆధిక్యంలో ఉండగా, రెండో అర్ధభాగంలో కృష్ణా జట్టు కూడా మరో గోల్ సాధించింది. రెండో అర్ధభాగంలో నెల్లూరు ఆటగాడు సుధాకర్‌రెడ్డి మరో గోల్ సాధించడంతో నెల్లూరు 2 – 1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మరో ఐదు నిమిషాల్లో ఆట ముగుస్తుందనగా, సుధాకర్‌రెడ్డి రెండో గోల్ సాధించి నెల్లూరు జట్టుకు విజయాన్ని అందించారు. తొలుత జరిగిన సెమీఫైనల్‌లో నెల్లూరు జట్టు 2 – 0 తేడాతో చిత్తూరుపై గెలుపొంది ఫైనల్స్‌కు చేరుకుంది. రెండో సెమీఫైనల్‌లో కృష్ణా జట్టు టై బ్రేకర్‌లో 4 – 3 గోల్స్ తేడాతో తూర్పుగోదావరిపై విజయం సాధించి ఫైనల్స్‌కు చేరింది. పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి ఈ నెల 10 నుంచి అనంతపురంలో కోచింగ్ క్యాంపును నిర్వహించనున్నారు. ఎంపికైన జట్టు ఈ నెల 17 నుంచి బెంగళూరులో జరిగే సంతోష్ ట్రోఫీ సౌత్‌జోన్ ఫుట్‌బాల్ టోర్నీలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనుందని నిర్వాహకులు తెలిపారు.



చాంపియన్‌గా నిలిచిన నెల్లూరు జట్టు

పశుసంపదతో పచ్చని శోభ

ప్రత్తిపాడు: పశు సంపదతో రైతు కుటుంబానికి పచ్చని శోభ వస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ప్రత్తిపాడులో నూతలపాటి పెదమస్తాన్నమ్మ, గింజుపల్లి తిరపతమ్మ క్రీడా ప్రాంగణంలో గింజుపల్లి పెదబాపయ్య చౌదరి మెమోరియల్ ఒంగోలు జాతి గిత్తల రాష్ట్రస్థాయి బండ లాగుడు ప్రదర్శన పోటీలను గురువారం రాత్రి ఆయన తిలకించారు. సబ్ జూనియర్స్ విభాగంలో పోటీలు జరిగాయి. బుధవారం రాత్రి హోరాహోరీగా సాగిన వ్యవసాయ విభాగ బండ లాగుడు పోటీల్లో కృష్ణా జిల్లా గిత్తలు సత్తా చాటాయి. గుంటూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల నుంచి 14 జతల ఎడ్లు పోటీల్లో పాల్గొన్నాయి. నెల్లూరు జిల్లా కొండాపురం మండలం కొమ్మి గ్రామానికి చెందిన చెరుకూరి వినోద్‌కుమార్ (ఒక గిత్త) జత 3,504.5 అడుగులు లాగి ఆరో స్థానం సాధించింది. విజేతలకు మంత్రి పుల్లారావు, ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు, గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయపాటి రంగారావు బహుమతులను అందజేశారు.

వసతిగృహాల్లోని సమస్యలను పరిష్కరించాలి



రాజేశ్వరికి వినతిపత్రమిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

నెల్లూరు రూరల్: వసతిగృహాల్లోని సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సునీల్ డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో డీబీసీడబ్ల్యూఓ రాజేశ్వరికి గురువారం వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మెనూ సక్రమంగా అమలు కావడం లేదని, మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు అందడం లేదని విన్నవించారు. ప్రతి వసతిగృహంలో మౌలిక వసతులను కల్పించాలని కోరారు. పీడీఎస్‌యూ నాయకులు శివ, శంకర్, చరణ్, శ్రీకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర


ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు


ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..


నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..


అధైర్యపడొద్దు : పెద్దూరులో ఓదార్పు


అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..


ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..

ఆశీర్వచనం


కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..


ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు


జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా


కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా


అన్నతో కరచాలనం చేయాలని..

నవ వసంతం


ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు


అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో జగనన్నతో చెల్లెమ్మలు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..
చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.
మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవరిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..
జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతకవచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారంలోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో కొనసాగింది.

• నీవెంటే


పెద్దూరులో జననేతతో కలసి నడుస్తున్న ముస్లిం

• కోలాహలం


పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

దివ్యమైన ఊరట


దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత


Praja Sankalpa Yaatra

హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికున్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపిస్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..



'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండనిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం